RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



12 దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :132 బుధవారం , ఆగుష్టు 27, 2025, పేజీలు -20 వెల :5/-




# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు

**పాట్నా,ఆగస్ట్26:** బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

●ప్రజలను మభ్య పెట్టేదకు ఎత్తులు ●ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని గుర్తించాలి ●మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు మధుసూధనాచారి, జోగు

**హైదరాబాద్,ఆగస్ట్26 :** సీఎం రేవంత్ రెడ్డి బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. మంగళవారం తెలంగాణభవన్ లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఫామ్‌హౌజ్‌లో మానవ మృగాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తీవ్రమైన విషయమన్నారు. కేసీఆర్‌కు, తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు.అహింస పద్ధతుల్లో తెలంగాణ తెచ్చిన మరో గాంధీ కేసీఆర్ అని అన్నారు. మృగత్వానికి ప్రతిరూపాలు కాంగ్రెస్ పాలకులే అని చెప్పారు.

- మిగతా2లో

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్



**కరీంనగర్,ఆగస్ట్26 :** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు.

- మిగతా2లో



## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

- మిగతా2లో

# ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు



మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

♦ఆధారాలు చూపినా ఎందుకు తిరస్కరించారు ♦కార్పోరేటర్ లాగా మాట్లాడుతున్న బండి సంజయ్

**హైదరాబాద్,ఆగస్ట్26:** ఓ కార్పొరేటర్ లా బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓటు- చోరిపై పార్లమెంట్ లో చర్చకు పట్టుబట్టామని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై చామల కౌంటర్ ఇచ్చారు. ఓటు- చోరీ జరగకపోతే చర్చ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. బిహార్ లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చెప్పారు. చర్చ జరిగితే ఎవరు దొంగ అనేది తెలుస్తుందని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ గురించి టీ-పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు- చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు.

2లో



2

# భారీ ఖైరతాబాద్ గణేశుడు

మట్టితో పాటు సంప్రదాయ రంగులు

నేడు పూజలతో అంకురార్పణ

ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాం

# ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

## హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

**నల్గొండ,ఆగస్ట్26 :** బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.



- మిగతా2లో

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పూజ

సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక

**హైదరాబాద్,ఆగస్ట్26 :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్.ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవిత హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ ొ÷ల్గ÷రెక్టర్ కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం

వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు

గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



**గాంధీనగర్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ):** భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్దం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వావలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో

- మిగతా2లో

## భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

2 సవాళ్లకు సిద్దంగా ఉన్నామన్న ఆర్‌బిఐ

## కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

2

క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి

## గవర్నర్లకు విచక్షణాధికారం

2

-ఆర్థిక బిల్లులను కూడా అడ్డుకోవచ్చు

-ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి: అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## భారీ ఖైరతాబాద్ గణేశుడు

హైదరాబాద్,ఆగస్ట్26: వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయకచవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయకచవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకాకర్శణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి మరింత శోభాయమానంగా తయారయ్యాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందచేశారు.

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

-మొదటిపేజీ తరువాయి: నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.
పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

-మొదటిపేజీ తరువాయి: ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

## గవర్నర్లకు విచక్షణాధికారం

న్యూఢిల్లీ,ఆగస్ట్26 : గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు

-మొదటిపేజీ తరువాయి: బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టుపట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ-, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు- పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు- చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.

# సిఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

-మొదటిపేజీ తరువాయి: ఎమర్జెన్సీ పెట్టి ప్రజలతో హాహాకారాలు చేయించిన ఇందిరాగాంధీ మృగత్వానికి ప్రతీక అన్నారు. నాడు ఢిల్లీలో టర్క్ మెన్ గేట్ దగ్గర వెలాది పేదల ఇండ్లు కూల్చిన మృగత్వం కాంగ్రెస్ పార్టీ సొంతమని విమర్శించారు.1969 ఉద్యమంలో వందలాది మందిని పొట్టన పెట్టు-కున్న మృగత్వం కాంగ్రెస్ పార్టీదేనని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మృగత్వం ఆనవాళ్లను వంట పట్టించుకున్నారని మధుసూదనాచారి విమర్శించారు. హామీలను నెరవేర్చడం చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి భాష మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సువర్ణ తెలంగాణగా మార్చిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తెలంగాణలో ప్రధాన సమస్యలన్నింటిని కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. సీఎం రేవంత్‌కు అధికారంతో ఒళ్ళు కొవ్వెక్కిందని మధుసూదనాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే బలుపు మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు. సీఎం మాటలకు విశ్వసనీయత లేదని అన్నారు. అది నోరా.. మోరా..?అని మండిపడ్డారు. యూరియా ఇవ్వని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని చెప్పారు. గతంలో ఏ కాంగ్రెస్ సీఎం ఇంత నీచమైన భాష మాట్లాడలేదన్నారు. రేవంత్ రెడ్డి ఓయూను స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ-లు చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. ప్రజలను క్షోభ పెడుతూ రేవంత్ మాయమాటలు చెబుతున్నారని మధుసూదనాచారి మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వంద సీట్లు- గెలుస్తామంటున్నాడని, ముందుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలి సవాల్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ప్రగతి భవన్ కంచెలు తీశామని చెబుతూ ఓయూలో కంచెలు ఎందుకు ఏర్పాటు చేశావని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం పోస్టుకు గౌరవం పెంచేలా మాట్లాడాలని, పిచ్చి వాగుడు వాగితే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఏమాత్రం బాగలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కూడా కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారని, నిత్యం కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రవర్తన వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటు-ందని జోగు రామన్న మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని, ఆయన కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ ఏమీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

-మొదటిపేజీ తరువాయి: మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

వాషింగ్టన్,ఆగస్ట్26 : భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

శ్రీనగర్,ఆగస్ట్26 : జమ్మూకశ్మీర్ ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే దోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కఠువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి విపత్తులు సంభవించాయి. జమ్మూ రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కఠువా, సాంబా, దోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్‌వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకుతోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్‌వాడ్, దొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు- తెలిపారు.దజమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి కృషి

**-పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణరావు**

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 26 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని ఓదెల దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి నూతనంగా ఎన్నికైన సభ్యులందరినీ సాంఘిక సంక్షేమ, గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావుతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణా రావు.ముందుగా ఒగ్గు పూజారులు డోలు సప్పులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే విజయరమణరావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ లకు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు ఆలయంలోకి ఘన స్వాగతం పలికిన తదుపరి వేదమంత్రాల సాక్షిగా ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దేవాలయం మాస్టర్



ప్లాన్ రూపొందించి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామన్నారు.కొత్త పాలకమండలి అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, మంత్రులు శ్రీధర్ బాబు,కొండ సురేఖ,లక్ష్మణ్ కుమార్ ల సహకారంతో రాబోయే రెండేళ్లలో ఓదెల దేవస్థానంలో భక్తులకు అన్ని రకాల వసతులు సౌకర్యాలను మెరుగుపరిచి అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే 18 మసాల కాలంలో నియోజకవర్గం లో 200 కోట్ల రూపాయల మేరకు అభివృద్ధి చేపట్టినట్టు తెలిపారు.ఒగ్గు కళాకారులకు ఆలయం ఆదాయంలో వాటా పెంచుతూ, ప్రభుత్వం నుండి జారీ చేయించిన జీవోలను ఒగ్గు పూజారులు, కళాకారులకు



అందించారు. ఎమ్మెల్సీ టీ.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ,అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించి సీఎం ని సహాయం కోరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, లైబ్రరీ జిల్లా చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు,పాలక వర్గం సభ్యులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ఆకుల మహేందర్ మాజీ ప్రజాప్రతినిధులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు మహిళలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

**-పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం.**

**-మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**

నర్సంపేట ఆగస్టు 26 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ కు చెందిన అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడ ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని పిల్లలు జన్మించిన తర్వాత



అర్హులైన రేషన్ కార్డు లలో పిల్లలను చేర్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే గాని అవకాశం రాలేదు అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు తో పాటు రేషన్ కార్డులో పిల్లలు లేని వారి పేర్లను చేర్చే కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద బడుగు బలహీన మైనార్టీ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కొక్క నియోజకవర్గానికి దాదాపు 5000 ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం ప్రారంభమై బెడ్ లెవెల్ వచ్చిన ప్రతి ఇంటికి లక్ష రూపాయలు మొదటి బిల్లు, సజ్జ లేవల్ నిర్మాణం అయిన వాటికి రెండు లక్షలు బిల్లు వచ్చిందని అన్నారు, ఈ కార్యక్రమంలో వాట్ ఆఫీసర్ శ్రీకాంత్ రేషన్ డీలర్ శశిరేఖ చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# అన్నం పెట్టే అన్నదాతల కంట కన్నీరు

**-యూరియా ఇవ్వడానికి రైతుకు కండిషన్లా..**

**-వ్యవసాయ అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేవా..?**

**-ప్రభుత్వానికి ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ సునీల్.**

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 26 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో యూరియా కొరతతో అన్నం పెట్టే అన్నదాతలు అల్లాడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే రైతుల పట్ల ఎంత జాలి దయా ఉన్నాయో అర్థం అవుతుంది అని ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కదారి సునీల్ మాట్లాడుతూ,ప్రభుత్వం దగ్గర ముందస్తు ప్రణాళికలు ఉంటాయి కదా..? వరి పత్తి మొక్కజొన్న ఎన్ని హెక్టార్లలో



వేస్తారు.గత సంవత్సరం ఈ సంవత్సరం పుష్టిగా సాగునీరు ఉన్న యూరియా కరువై పంటలు వేసిన నాట్లు వేసినట్టుగానే ఏమాత్రం పెరగకుండా వేసిన పంటలకు పెట్టుబడులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని రైతులు రోజుల తరబడి సహకార సంఘాల కార్యాలయాల చుట్టూ యూరియా కోసం రైతుల కంట కన్నీరు పెడుతున్న ప్రభుత్వం కనికరించడం లేదని వెంటనే యూరియా అందుబాటులోకి తేవాలని కదారి సునీల్ డిమాండ్ చేశారు.

# దేశ రాజకీయాల్లో ట్రెండ్ సెట్టర్ డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డి

**-తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఆగస్టు 26 :

భారత ఉపరాష్ట్రపతి పదవి ఒక రాజ్యాంగ బద్ధమైన ఉన్నతమైన స్థానం తాజా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున జస్టిస్ బీ.సుదర్శన్ రెడ్డి( సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి) నీ అభ్యర్థిగా ప్రకటించడంలో రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని అంతేకాకుండా దేశ రాజకీయాల్లో ట్రెండ్ సెట్టర్ గా నిలిచారని తెలంగాణ స్టేట్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణ రాష్ట్రం దేశ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశ రాజకీయ డైనామిక్స్ మార్పులకు, చర్చకు, కేంద్రం బిందువుగా ఉండడం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న నాయకత్వం తెలంగాణ గడ్డ నుంచి పరివర్తన చెందుతుంది అనడం ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు.న్యాయానికి న్యాయం జరగాలంటే: జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందినవారు కావడం ఆయన న్యాయపరమైన, నిష్పక్షపాతమైన సామాజిక న్యాయం పట్ల ఆయన ఆలోచనలు ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రతిబింబిస్తున్నాయని తెలంగాణలో కుల గణన ( కుల సర్వే) చేపట్టడం ద్వారా రేవంత్ రెడ్డి దేశ రాజకీయాలలో ఒక కొత్త ట్రెండును సృష్టించారని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా: దేశంలో ఎక్కడా లేని విధంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయిలో ఇలాంటి సర్వేలు చేపట్టడం ద్వారా రేవంత్ రెడ్డి ఒక సామాజిక విప్లవానికి నాంది పలికారని అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఆలోచన దేశవ్యాప్త కులగణనకు డిమాండ్ పెంచిందని, రాహుల్ గాంధీతో



సహా కాంగ్రెస్ నాయకులు ఈ అంశాన్ని జాతీయ ఎజెండాగా తీసుకొని ముందుకు తీసుకు వెళు తున్నారని రేవంత్ రెడ్డి వ్యూహాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పోలికలు: వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక శక్తివంతమైన నాయకుడని ఆయన సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, పాలనలో సంస్కరణలు వంటి అంశాలతో జాతీయస్థాయిలో కాంగ్రెస్ కు బూస్ట్ ను ఇచ్చారని రేవంత్ రెడ్డి కూడా ఇలాంటి నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగుతున్నారని వైయస్ తన పాలనలో ఆరోగ్యశ్రీ, రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, అదే విధంగా రేవంత్ రెడ్డి తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కుల గణన, వంటి కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్నారని ఈ ఇద్దరు నాయకుల్లోనూ ఉన్న ఒక సామాన్య లక్షణం ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను పరిష్కరించే చొరవ, వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ లోఅజేయ శక్తిగా నిలిపారని అదే స్ఫూర్తితో నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ ను బలోపేతం చేస్తూ జాతీయ రాజకీయాలలో పార్టీకి దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. బి.సుదర్శన్ రెడ్డి ఎన్నిక అమోఘం: జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రదర్శన లో రేవంత్ రెడ్డి వ్యూహాలు మెరుగు పడుతున్నాయి అనడంలో అతిశయోక్తం లేదని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# విహార యాత్రకి బయలుదేరిన ఆర్టీసీ నర్సంపేట డిపో విశ్రాంత ఉద్యోగులు



నర్సంపేట ఆగస్టు 26 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో వన్ డే టూర్ ప్యాకేజీ లో భాగంగా నర్సంపేట డిపో విశ్రాంత ఉద్యోగులు ఉదయం 6గంటలకు డీలక్స్ బస్సు లో నర్సంపేట నుండి మల్లూరు హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి టెంపుల్, వాజేడు బొగత జలపాతం, లక్నవరం, మేడారం దర్శనం చేసుకుంటారు. ఇట్టి సదావకాశం కల్పించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ కి డిపో విశ్రాంత ఉద్యోగులు ధన్యవాదములు తెలియజేసారు.

# వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



ముధోల్,26ఆగస్టు(తెలంగాణ పత్రిక)

వన మహోత్సవంలో ప్రతి ఒక్క రు భాగస్వాములు కావాలని ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య అన్నారు.మంగళవారం మండ ల కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రావి, మర్రి,వేప తో పాటు పలు రకా ల మొక్కలను నాటారు.ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యాన్ని కాపా డుతూ భావితరాలకు సహజ సిద్ధ మైన వాయువును అందించేందుకు వన మహోత్సవంలో భాగంగా మొ క్కలను నాటామన్నారు.ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేగోడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఖాళీల భర్తీకి అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

( తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 26)



రేగోడు కస్తూరిబా గాంధీ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఖాళీల భర్తీ చేయుటకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ స్వయం ప్రభ తెలిపారు, అతిథి అధ్యాపకులు పీజీ సిఆర్టి సబ్జెక్టులు ఫిజిక్స్ ఒకటి కెమిస్ట్రీ ఒకటి, విద్య అర్హతలు పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు బిఈడి సంబంధిత సబ్జెక్టు బోధనలో అనుభవం ఉండాలి అదేవిధంగా హెడ్ కుక్ పోస్టుకు 10వ తరగతి పాస్ అయి ఉండాలి పెద్ద మొత్తంలో వంట చేసే అనుభవం ఉండాలన్నారు, అసిస్టెంట్ కుక్ ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి, దరఖాస్తు చివరి తేదీ ఆగస్టు 31 సాయంత్రం ఐదు గంటల లోపు రేగోడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆసక్తిగల మహిళా అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపల్ స్వయం ప్రభ తెలిపారు..

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)



కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేస్ లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించగా ఎంతోమంది నిరుపేదలు పెళ్లిళ్లకు, శుభకార్యాలకు ఉపయోగించుకున్నారని తెలిపారు. నేడు కనీస మెయింటినెన్స్ చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలు, జంతువుల వ్యర్ధాలతో అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారైన పరిస్థితి తీసుకొచ్చారంటూ ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు ఎం.కృష్ణారెడ్డి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈఈ రమేష్, డీఈ శంకర్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, పాతూరి గోపి, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వినాయక మండపాలలో తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తలు

**-ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి**

నర్సంపేట ఆగస్టు 26 తెలంగాణ పత్రిక




వినాయక చవితి సందర్భంగా దుగ్గొండి ప్రజలు మండపాలలో తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తలు:పరిమిషన్ ఆన్లైన్లో తీసుకోవలెను.ప్రతి ఒక విగ్రహంకీ ఒక ఆర్గనైజర్ 24/7 ప్రత్యేకంగా ఉండవలెను.ఎలెక్ట్రిక్ కనెక్షన్ సంబంధించిన డిపార్ట్ మెంట్ తోనే తీసుకోవలెను. డీజే లు ఉపయోగించ కూడదు.నార్మల్ ప్రదేశంలో 55 డెసిమల్ స్కూల్ హాస్పిటల్ ప్రదేశంలో 50 డెసిమల్ సౌండ్ మాత్రమే ఉపయోగించవలెను.ఎలాంటి కమ్యూనిటీ,పార్టీలకు విరుద్ధంగా పాటలు పెట్టకూడదు. విగ్రహ ప్రదేశాలలో మద్యం సేవించి కాని అసాంఘిక కార్యక్రమాలు చేపట్టకూడదు. ఫైర్ ఎక్స్టింగీషర్ :-ఫస్ట్ ఎయిడ్ సాండ్ వాటర్ ఫామ్ లాంటివి ఏర్పాట్లు చేసుకోవాలి. మా పోలీసు వారికి సహకరించి ఎలాంటి లా అండ్ ఆర్డర్ కి ఇబ్బంది కలిగించ కుండ వినాయక చవితిని జరుపుకోవాల అని దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి తెలిపారు.

# గణేష్ మండపాలకు ప్రసాదాల పంపిణీ



కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 26 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మమ్మద్ షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారులు ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి గణేష్ మండపాలకు ప్రసాద పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ శెట్కార్ మరియు ప్రభుత్వ సలహాలు షబ్బీర్ అలీ కలిసి కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రతి మండపానికి లడ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో ఇలియాస్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ గొడుగుల శీను మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

# టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి

సంగారెడ్డి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డిలో మంగళవారం టిజిఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి సంగారెడ్డి లోని పాత బస్టాండ్ లో వాసవి మా ఇల్లు ఆధ్వర్యంలో జరిగిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 5016 వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. వాసవి మా ఇల్లు తరపున వివిధ శాఖలలో వివిధ గల్లీలలో పనిచేటటువంటి వినాయకులను పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల వద్ద ఉందని ప్రజలు కూడా అర్థం చేసుకొని మట్టి విగ్రహాలను పూజించాలని ఆమె తెలిపారు. ఉచితంగా పంపిణీ చేసి వినాయకులను తీసుకొని అందరూ ఇళ్లలో పెట్టుకుని నవరాత్రులు పూజ చేసి మొక్కుతే ఆ గణపతుడు మనకు అష్ట ఐరక్యాలు కలగజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# పరామర్శ...

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 26 అడిచెర్ల రమేష్(తెలంగాణ పత్రిక)



పెద్దపల్లికి చెందిన సీనియర్ రిపోర్టర్ లైశెట్టి రాజు,బీఆర్ఎస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ భిక్షపతి తండ్రి గారైన భూమయ్య అనారోగ్య కారణాల వలన ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.ఈ మేరకు వారి స్వగ్రామం దొంగతుర్తి లోనీ వారి స్వగృహంలో భూమయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బీ.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,చొప్పరి అన్వేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యనే







**-విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**
**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**
**-విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 26:

దామరచర్ల మండల కేంద్రంలో 2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల అదనపు భవన సముదాయమును శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు అందులో భాగంగానే గురుకులాలలో కాస్మోటిక్ ఛార్జీలు,మెస్ చార్జీలు పెంచారని అన్నారు.. అలాగే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకొని వస్తున్నారని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి పేద విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ గురుకులాలకు పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు తెలియజేశామని అన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు.ఒక విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందితే ఒక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు.విద్యార్థి మంచిగా చదువుకొని మన మిర్యాలగూడకి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎమ్మార్వో, ఎంపిడిఓ, ఎంఇఓ బాలాజీ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# రైతుల సమస్యలు విస్మరించి రాజకీయ యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**-ఉమ్మడి వరంగల్ జిల్లాలో 262 కోట్ల బోనస్ ఎగవేసి బోగస్ యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ**
**-రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీ అంగు ఆర్భాటాలతో యాత్రలు**
**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత - నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట ఆగస్టు 26 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో యూరియా కుంభకోణానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం..మార్కెట్ ధర కంటే అధిక ధరకు నానో యూరియా అమ్ముతూ రైతులను ఆర్థికంగా దోచుకుంటున్న ప్రభుత్వాలు..యూరియా ఆడిగిన రైతుల పైన పిడిగుద్దులతో కాంగ్రెస్ దండయాత్ర...రాష్ట్రంలో రైతులకు 1267 కోట్లా బోనస్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 262 కోట్లా బోనస్ ఎగవేసి బోగస్ యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ...రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీ అంగు ఆర్భాటాలతో విజయ యాత్రలు చేస్తున్నది..వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన రుణమాఫీ, కౌలు రైతులు ,రైతు కూలీలకు ఇచ్చిన హామీలపైన,ఎగబెట్టిన రైతూ భరోసా పైన ఎందుకు ప్రస్తావించడం లేదు..ప్రభుత్వం పేరుతో యాత్ర చేయడానికి భయం ఎందుకు స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రాజకీయ యాత్రలు..యూరియా కొరత పైన ముఖ్యమంత్రి ,ప్రధాన మంత్రిని ఎందుకు నిలదీయడు...యూరియా కొరత పైన కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ఉన్న లాలూచీ ఒప్పందం ఏంటి...52 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా రైతుల కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని కానీ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఎందుకు అడగడం లేదు..యూరియా జాతీయ సమస్య అయితే పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడు..యూరియా కోసం క్యూలైన్లలో నిలబడిన రైతులను అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రులు బిజెపి పార్టీని, కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు...క్యూలైన్లలో నిలబడే వేలమంది రైతులు నిజంగా బిఆర్ఎస్ పార్టీ రైతులే అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీకి డిపాజిట్లు కూడా రావు..రైతులకు ,రైతుకూలీలకు కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎగవేసి కాంగ్రెస్ పార్టీ బోగస్ యాత్రలు చేస్తుంది..యూరియా కొరత కాంగ్రెస్ పార్టీ సృష్టించిన కృత్రిమ కొరత మాత్రమే....కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కోసం లైన్ లలో ఎందుకు నిలబడటం లేదు వారికి యురియాతో పని లేకుండానే పంటలు పండిస్తున్నారా....రాష్ట్రంలో , జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును చేపట్టి పూర్తి చేయలేదు , ఒక్క ఎకరానికి అదనంగా సాగునీరు అందివ్వలేని అసమర్థ కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వానికి ఎలాంటి యాత్రలు చేసే అర్హత లేదు...420 హామీలు ,ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

# భారతీయ యువ సేవ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 28న కోర్ కమిటీ సమావేశం

సత్తుపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనాపురం గ్రామంలో ఈ నెల 28 న భారతీయ యువ సేవ సంఘ్ (బివైఎస్ఎస్) ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఎం ఎస్ ఎం ఈ శాఖలకు అనుబంధంగా పని చేస్తూ అదే విధంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిద్ధాంతాలతో బివైఎస్ఎస్ పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా బివైఎస్ఎస్ ఆల్ ఇండియా ఇంచార్జ్, నేషనల్ జనరల్ సెక్రటరీ మరియు సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ యశ్ పవర్., ?సౌత్ ఇండియా లీగల్ అడ్వైజర్ మరియు హై కోర్ట్ అడ్వకేట్ గడిపే ప్రశాంత్, అమిత్ షా యూత్ బ్రిగేడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ కోర్స రమేష్ బాబు, ?బివైఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు అడ్వకేట్ కె వి వీ ఎస్ ప్రభాకర్ రావు, భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్, బివైఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు అడ్వకేట్ భువనగిరి సత్యశ్రీనివాస్ దాస్ తదితరులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28 న మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు సంబంధించి మండలానికి 20 మంది చొప్పున హాజరు కావాలని మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

**-సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీలో చేరిక**

పరకాల నియోజకవర్గం ఆగస్టు 26 తెలంగాణ పత్రిక





హనుమకొండ భవాని నగర్ తన నివాసం యందు సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ - బిజెపి నాయకులు దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమంచి రమేష్, రవి, పర్వతం భీములు,యాకయ్య, రాజు, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు అనుముల రాజు, నరసయ్య దాదాపు 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

**-న్యాయవాదుల రక్షణ చట్టం కోసం డిమాండ్**

**లక్షెట్టిపేట, ఆగష్టు 26,తెలంగాణ పత్రిక:**



నిన్నటిరోజు కూకట్ పల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ ఇ సి మెంబెర్ అయిన న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు దాడికి గురైన నాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ లక్షెట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదుల రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి రోడ్డుపైకి వచ్చి నినదించారు ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్యన్న,జనరల్ సెక్రటరీ ఎస్ ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షుడు నలినికాంత్,న్యాయవాది శ్రీమతి పద్మ సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమరెడ్డి, కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్,గాండ్ల.సత్యనారాయణ, నగురు రవీందర్ ,చుంచు తిరుపతిస్వామి,సదాశివ,రెడ్డిమల్ల ప్రకాశం మరియు శ్రీమతి సజని తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**వాంకిడి ,ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండలం రైతులతో జిల్లా సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...గత వారం క్రితంకొమురం భీం ప్రాజెక్టు ఒక్కసారి 7 గేట్లు ఎత్తివేయడంతో ఆ వరద ప్రవాహానికి వాంకిడిమండలంలోని ఆ వాగుకు ఆనుకొని ఉన్నా జైత్పూర్, బోర్ద 20 మంది రైతులకు చెందిన దాదాపు 40 ఎకరాల వరకు పత్తి ఇతర పంటలు నష్టపోయాయి. కాని వారం రోజులైనాదఇంతవరకు జిల్లా అధికారులు రైతులకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించ లేదని ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పేద వర్గానికి చెందిన వారని వ్యవసాయం తప్ప వేరే జీవన ఆధారం లేదని ఆయన పేర్కొన్నారు. కావున వెంటనే జిల్లా అధికారులు స్పందించి వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యకర్తలు మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం...

**-విఘ్నేశ్వర నవరాత్రులలో అందరూ మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం..**

**-విఘ్నేశ్వరుని కృప మన అందరిపై ఉండాలి..**

**-పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ సంతోషం...**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయరమణరావు..**

**పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 26 ఆడిచర్ల రమేష్ తెలంగాణ పత్రిక**





పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి మునిపాలిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా మట్టి గణపతులు మున్సిపల్ కమిషనర్ స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణరావు మాట్లాడుతూ,విఘ్నేశ్వర నవరాత్రులలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్నారు.పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు.పెద్దపల్లి పట్టణంలో జరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ వివరించారు.పెద్దపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలి కోరారు.అభివృద్ధి విషయంలో రాజి పడేది లేదని తెలిపారు.గణపతి నవరాత్రుల విషయంలో ఎలాంటి అవాంఛ సంఘటనలు ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతి యుతంగా అందరూ నవరాత్రులు జరుపుకోవాలని ప్రజలను కోరారు.అనంతరంఎమ్మెల్యే విజయరమణరావు జెండా చౌరస్తా నుండి చిరు వ్యాపారులను కలుస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ సుభాష్ చౌరస్తా వరకు కలియ తిరిగారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్,మున్సిపల్ ఎ.ఈ,వార్డు ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు,పట్టణ ఆర్.పి.లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరతపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వైఫల్యం

**-తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**



కల్వకుర్తి పట్టణంలోని స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలం ముందు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన పూర్తిస్థాయిలో యూరియా నిలువలు లేకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఇక్కట్లను ఎదుర్కొంటుంటే, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు చోద్యం చూస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైన నెట్టే ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలోని రైతాంగాన్ని మరియు రైతులని మోసం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలు నడుపుతున్నటువంటి రేవంత్ సర్కార్ ఇక నైనా రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చాలని గణేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎరువుల కొరత పైన ముందు చూపు లేకపోవడం వ్యవసాయ రంగంపై అవగాహన లేకపోవడం వలనే నేడు రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రోడ్లపైకి రైతన్నలు వచ్చి నిరసనలు తెలుపుతున్న కాంగ్రెస్ తరపున చోద్యం చూస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో నాడు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న 10 సంవత్సరాలలో ఏనాడు రైతులకు యూరియా కొలతలు లేకుండా పూర్తి ప్రణాళికతో రైతులకు సకాలంలో అందించిన బి పార్టీ, కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో రైతులకు నిరంతర 24 గంటల విద్యుత్ అందించి,రైతులకు పంట వేసుకునే సమయానికి రైతుబంధు డబ్బులు వేసేవారు ,నాడు కెసిఆర్ ప్రభుత్వంలో పంటకు పంటకు ముందు రైతుబంధు డబ్బులు వస్తే, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు డబ్బులు వేస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు చనిపోయిన రైతులకు రైతు బీమా 5 లక్షల రైతు మరణించిన వారం రోజుల్లో చెక్కులు వచ్చేవని, కేసీఆర్ గారు ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగం పైన సదస్సులు నిర్వహించి పల్లె పల్లెకు రైతు వేదికలను నిర్మించి, వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి,వ్యవసాయ రంగాన్ని రైతులకు అండగా నిలిస్తే. నేటి కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం మాత్రం రైతన్న నడ్డి విరిగే విధంగా ఎప్పుడొస్తుందో కరెంటు ఎప్పుడు పోతుందో తెలియక ఎమర్జెన్సీ కాలాన్ని తలపిస్తుంది.రాష్ట్రంలో రైతులకు సమయానికి రైతుబంధు డబ్బులు పడక రైతు పెట్టుబడికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చి వ్యవసాయ రంగంపై ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చాటాలని ధారమోని గణేష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే వడ్లకు క్వింటాలకు 500 రూపాయల చొప్పున అదనంగా ఇస్తామని చెప్పి ,రాష్ట్రంలోని రైతులు వడ్లను అమ్మి రెండు నెలలు పైబడిన నేటికీ రైతులకు బోనస్ డబ్బులు ఒక్క రూపాయి కూడా రాకపోవడం దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటు. వెంటనే వడ్లకు బోనస్ డబ్బులను విడుదల చేయాలనీ తెలంగాణ జాగృతి తరపున గణేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజయ్య , పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తెలంగాణ జాగృతి నాయకులు పెరుమాళ్ళ కృష్ణ, మార్చాల ఆంజనేయులు, నరేందర్ చారి తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ కార్యాలయం ముందు ఉద్యోగుల ధర్నా

**సంగారెడ్డి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

సంగారెడ్డి జిల్లాలోని మిషన్ భగీరథ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ కాంట్రాక్టర్లు సోమవారం మిషన్ భగీరథ జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అప్పులు చేసి పనులు పూర్తిచేసిన తాము బిల్లులు సకాలంలో అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాంట్రాక్టర్లు తెలిపారు. అప్పులు చేసి ప్రజలకు మంచినీళ్లు తాపేవారికి బిల్లులు ఇవ్వకపోతే ఎవరికి ఇస్తారని వాళ్లు మండిపడ్డారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను పక్కనపెట్టి పనులను పూర్తి చేసిన మిషన్ భగీరథ పనులను కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. కొంతమంది బడా నాయకులు అసలు పని చేయకుండానే వేరే హౌసింగ్ బిల్లులు లేపుకుంటున్నారని మాకు పని చేసిన వారికి ఎందుకు ఇవ్వటం లేదని వాళ్ళు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలుసుకొని వెంటనే స్పందించి తమ బిల్లులు ఇప్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## గణేష్ నవరాత్రుల మండపాలకు ఉచిత విద్యుత్

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 26:**



తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా 27-08-2025 నుండి 06-09-2025 వరకు నిర్వహించబోయే శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలకు మరియు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు, విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి, రవాణా మరియు బిసి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ గారికి,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నగారికి,వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మరియు నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసు స్టేషన్ లో కలిసి పర్మిషన్ తీసుకుని మండపాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా యూత్ కాంగ్రెస్ ఏన్కూర్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## మండల ప్రజలకు తల్లాడ పోలీస్ వారి సూచన

**తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 26**




గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతి, సామరస్యంతో జరగాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఉత్సవ కమిటీలతో తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్ఠించాలని, డీజేలు, బాణాసంచా వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదని నింబంధనకు విరుదంగా శబ్దం చేస్తున్నట్లు అనిపిస్తే అట్టి వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. కమిటీ వారు దగ్గర ఉండి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎటువంటి రాజకీయ పార్టీ గొడవలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులదని అత్యవసర పరిస్థితిలో డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు మండల ప్రజలు అందరు కలసికట్టుగా ఆనందాలతో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని తెలిపారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు టీషర్ట్ నెట్ వాలీబాల్ అందజేసిన

**-మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్**




**గొల్లపల్లి ఆగస్టు 26తెలంగాణ పత్రిక**

గొల్లపెల్లి మండలం లోని చిల్వకోడూర్ గ్రామానికి చెందిన యువకులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ క్రీడాకారులకు సంబంధించిన వాలీబాల్ టీషర్ట్ నెట్ మంగళవారం ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ ప్రజల సమక్షంలో క్రీడాకారులకు అందజేశారు కార్యక్రమంలో గుండి బుజ్జన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య ,పాక్స్ డైరెక్టర్ సికినికాంతం నాగయ్య నక్క కొమురయ్య ,చొప్పదండి చంద్రయ్య ఎస్.కె ఫక్రుద్దీన్ ,గడ్డి కొమరయ్య, అల్లాడి వేణు ,ఏదుల గంగయ్య, గుండి శేఖర్ , నక్క సతీష్ ,తోట్ల సురేష్ భూసారపు వెంకటేష్, ముద్దం సాయికుమార్ ,ఎండి నిజాముద్దీన్, యువకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్ఐ,మాట్లాడుతూ యువకులు ఇలాంటి క్రీడలలో పాల్గొని చెడు అలవాట్లకు మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని మన గ్రామానికి మంచి పేరు తేవాలని వారికి తెలియజేశారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మతసామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, వినాయక చవితి పర్వదినం పర్యావరణహిత పండుగ కావాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని నామ పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## సింగసముద్రం పెద్ద కాలువ పూటికతీత ముళ్ళపోదల తొలగింపు పనులు ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ నిధులతో సింగసముద్రం పెద్ద కాలువ, పుటిక తీత ముళ్ళపదలు పనులు ప్రారంభించారు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట యాదవ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కాలువలో ముళ్ళ పొదలు, మట్టి పేరుకుపోయి రైతుల పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని, దాదాపు ఈ పుటిక ముళ్లపదలు తొలగించడం వల్ల ఈ కాల్వ ద్వారా 2000 ఎకరాలు నీరు అందుతుందని, అంతేకాకుండా పొన్నాలపల్లి లక్ష్మీపూర్, ఎల్లారెడ్డిపేట మండలం వరకు ఈ కాలువ ద్వారా నీళ్లు వెళ్లి పంట పొలాలకు అందుతాయని దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, తెలిపారు, కాల్వ కింద ఉన్న రైతులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, అభిలాష్, కమలాకర్ రెడ్డి, కూర సురేష్, మీను, నాగరాజు గౌడ్, చిట్టెంపెల్లి రాజు, కొలనూరి వేణు, శంకర్ రైతులు బాలయ్య, రామచంద్రం, రాములు, వెంకటి, రాజు,పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎలక్షన్స్ పార్టీని బలోపేతం చేయడానికి కీలక సూచనలు

-ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు

నర్సంపేట ఆగస్టు 26 తెలంగాణ పత్రిక



ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆదేశాల మేరకు హనుమకొండ డిసిసి భవన్ లో నిర్వహించిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ రెగ్యులర్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విచ్చేసి మహిళా కాంగ్రెస్ నాయకులకు పార్టీ బలోపేతం, పార్టీని నిర్వహిస్తున్న కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎలక్షన్ల గురించి కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అధ్యక్షత వహించి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా, మండల, గ్రామ, బూతు స్థాయి నాయకులకు కీలక సూచనలు చేశారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

సంగారెడ్డి జిల్లాతెలంగాణ పత్రిక రాయికోడ్ ఆగస్టు 26:



ఆదిదేవుడు విఘ్నేశ్వరుడు దీవెనలతో విగ్నాలన్ని తొలగిపోవాలని కోరుతూ రాయికోడ్ మండల ప్రజలందరికి కాంగ్రేస్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాడు అయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం పురస్క రించుకుని మండల ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని గణనాథున్ని కోరుకున్నట్టు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాతో, అభివృ ద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని స్పష్టం చేశారు.

## మట్టి వినాయకుని తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులకు అభినందించిన

-మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్

-చాకరిమెట్ల ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆశీర్వదించారు



శివంపేట/తెలంగాణ పత్రిక 26

ఈరోజు ప్రాథమిక పాఠశాల టీక్య తాండ విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసినారు ఈ కార్యక్రమంలో భాగంగా చాకరిమెట్ల ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ శర్మ గారు విద్యార్థులను మట్టి గణపతి చేసినందుకు ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్ ప్రధానోపాధ్యాయు రాలు మంజుల మరియు అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంతోష విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి

-రేవంతరెడ్డికి చిమెన్నుబాయి గతి పట్టిస్తాం..

-ఉపకార వేతనాల కోసం ఏబివిపి ధర్నా..

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 26 ఆడిచర్ల రమేష్ తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడములేదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగులో ఉన్న ఉపకారవేతనాలు, రీయిబర్సుమెంటు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ,పేద విద్యార్థులకు ఉపయోగపడే ఫీజు రీయింబర్సుమెంటు, స్కాలరుషిప్పులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయని వాపోయారు. విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నా ముఖ్యంత్రి రేవంతరెడ్డి చేష్టలుడిగి చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ. 8 వేల మూడువందల కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్, ఉపకారవేతనాలు పెండింగులో ఉన్నాయని తెలిపిన ఆయన, కేవలం ఎన్నికల సమయంలోనే రేవంతరెడ్డికి విద్యార్థులు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా పట్టించుకోకుండా రోజులు గడుపుతున్నారని, హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని కోరినా వినేనాధుడు కరువయ్యారని విమర్శించారు. విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టి చిమెన్నుబాయికి పట్టించినగతిని ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి చూపిస్తామని రాజశేఖర్ హెచ్చరించారు. ధర్నాలో ఎస్ఎఫ్ఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఓమేష్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, అభి, దేవా, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...





వనమహోత్సవంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని 31, 32 వార్డుల్లో మంగళవారం మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని ప్రతి ఇంట్లో రెండు మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. పండ్లు, లేదా పూల మొక్కలను ప్రతి ఇంటి ముందు నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో మున్సిపల్ ఏరియా లో ఉన్నటువంటి ప్రతి ఇంటిలో రెండు మొక్కలు నాటాలని తెలిపారు పండ్ల మొక్కలు గాని, పూల మొక్కలు గాని, ఇతర ఏ మొక్కలైనా ఆక్సిజన్ ఇచ్చేటటువంటి మొక్కలను పెంచుకుంటే మన ఇంటి ముందు బాగుంటుందని ఆయన సూచించారు. మొక్కలు అందించే ముందు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి చాలువతో సన్మానించి, మొక్కలు పంచే కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఇలాంటి అప్పుడు ప్రతి వార్డులో మొక్కలు నాటుకొని కాలుష్యం లేకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామప్ప, మరియు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# షీటీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

కోదాడ : ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక )







సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో షీ టీం ఎస్సై మల్లేష్ సూచనలతో మంగళవారం కోదాడ పట్టణం లోని తేజ టాలెంట్ స్కూల్ నందు షీ టీమ్స్ సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో స్కూల్లో కళాశాలలో వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వలలో పడి మోసాలకు గురి కావద్దని. బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలుపకూడదని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎంపిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామనిఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారు. ఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమం నందు తేజ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపల్ బి.సోమా నాయక్, షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్తులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో వీధి కుక్కల స్వైర విహారం ఒక్కసారిగా 20 మందిపై వీధి కుక్కల దాడి

-స్పందించిన మెదక్ జిల్లా కలెక్టర్

-వీధి కుక్కలను బంధించే వారిని గ్రామంలోకి పంపిన అధికారులు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,26 (తెలంగాణ పత్రిక):



వీధి కుక్కల దాడిలో 20 మంది గాయాలైన ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో సోమవారం రాత్రి వీధి కుక్క స్వైర విహారం చేసింది. గ్రామంలో సుమారుగా 20 మందిపై ఒక్కసారిగా దాడి చేసింది. రోడ్డుపై వెళ్తున్న ఒక్కొక్కరిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ బాధితులను స్థానికులు 108 వాహనంలో తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు, అందులో తీవ్రంగా గాయపడిన నలుగురిని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, ఒక బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో ఆ బాలుడిని గాంధీ ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాటు చేశారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వీధి కుక్కలను బంధించే ఏర్పాటు చేశారు. కుక్కలు పట్టే వారిని గ్రామానికి పంపించిన అధికారులు గ్రామంలో పూర్తిగా కుక్కలను బంధిస్తున్నారు. వీధి కుక్కల స్వైర విహారంలో గాయపడిన పలువురు బాధితులు తూప్రాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు గ్రామస్తులు తెలిపారు.

## జ్వరంతో బాధపడుతున్న విద్యార్థినులను పరామర్శించిన దావ వసంత

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 26



జగిత్యాల పట్టణం భవాని నగర్ లోని బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 100 మంది పైగా విద్యార్థినులు జ్వరంతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకొని స్కూల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ధైర్యం చెప్పిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పై ఈ ప్రభుత్వానికి కనీస సోయి కూడా లేదని అన్నారు. వైద్యాధికారులతో మాట్లాడి హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. గురుకుల పాఠశాలకు తల్లిదండ్రులు పిల్లల్ని పంపాలంటే భయపడుతున్నారని అదే బిఆర్ఎస్ ప్రభుత్వంలో అడ్మిషన్స్ ఫుల్ అయ్యేవి అని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పిల్లలకు విద్య తో పాటు మెరుగైన వైద్యం ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఖరీదైన కార్లలో మేకల దొంగతనం









**- నాలుగు అంతర్ జిల్లా దొంగల ముఠాలను అరెస్టు చేసిన నల్గొండ జిల్లా పోలీసులు**
**- నాలుగు ముఠాల 16 మంది సభ్యులు అరెస్ట్**
**- పరారీలో ఇద్దరు నిందితులు**
**- నిందితుల వద్ద 2,46,000 రూ...నగదు.2,75,000 రూ...విలువ గల 22 గొర్రెలు.47 లక్షల విలువ గల 8 కార్లు స్వాధీనం**
**-కేసులో చాకచకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులకు ప్రశంస పత్రాలు రివార్డులు అందజేత**
**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 26:

నల్లగొండ జిల్లాలో గత కొంత కాలంగా మేకలు,గొర్రెలు దొంగతనం జరుగుతున్న నేపధ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులపై నిఘా ఉంచి 2025 ఆగస్టు 25వ తేదీన సుమారు సాయంత్రం 6 గంటల సమయంలో శాలిగౌరారం పోలీస్ వారు బైరవోనిబండ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో ఒక షిఫ్ట్ డిజైర్ కారు ఏపీ 09 బి క్యు 3128 వాహనం వారి నుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా వెంటనే శాలిగౌరారం పోలీస్ వారు అట్టి వాహనాన్ని పట్టుబడించి చేసి కారులో ఉన్న సంపంగి వెంకటేష్ ,వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,సంపంగి శారద ,దాసర్ల వినోద్ కుమార్( కోటి ) వీరిని అదుపులో తీసుకొని వారిని ఫింగర్ ప్రింట్ స్కానర్ తో చెక్ చేయగా వారిపై గతంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలింది.వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారు.అనుకున్న ప్రకారంగా వీరికీ పరిచయం ఉన్న వారందరూ కలిసి నాలుగు గ్యాంగ్ లుగా ఏర్పడి ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో ఖరీదైన కార్లలో వచ్చి మేకలను కార్లలో వేసుకొని మేకల దొంగతనాలకు పాల్పడుతుంటారు.పట్టుబడిన నేరస్థులు చెప్పిన వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లాలో మొత్తం 15 చోట్ల రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్కర్నూల్ జిల్లాల పరిధిలో 10 చోట్ల మేకల దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు. దొంగలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకుంటారు.ఇట్టి 26 నేరాలలో సంబంధించి 200 లకు పైగా మేకలను రెండు లక్షల నలబై ఆరు వేల రూపాయల నగదు, 2 లక్ష డెబ్బైయిదు వేల రూపాయల విలువ గల 22 గొర్రెలు , 47 లక్షల విలువ గల 8 కార్లు సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.పట్టుబడిన నేరస్థుల వివరాలు: మొదటి దొంగల ముఠా సభ్యులు 1) సంపంగి వెంకటేష్(27) పిడుగురాళ్ల మండలం పల్నాడు.2) వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(44)గుడపూర్ గ్రామం మునుగోడు మండలం.3) సంపంగి శారద (40)భర్త: వెంకన్న అలీనగర్ అనుముల మండలం.4) దాసర్ల వినోద్ కుమార్ (28)నిడమనూరు నల్లగొండ జిల్లా రెండవ ముఠా 1) వారికుప్పల రవి(19)శివన్నగూడెం గ్రామం మర్రిగూడ మండలం.2) గండికోట శివ కుమార్(22) బాలాపూర్ రంగారెడ్డి. 3) అమ్ములూరి విజయ్ తండ్రి(25)గురజాల మండలం పల్నాడు జిల్లా.4) వరికుప్పల రాజు(25),శివన్నగూడెం గ్రామం మర్రిగూడ మండలం.5) లింగాల అశోక్(19)తడికెలపల్లి గ్రామం ఇల్లందు కొత్తగూడెం.6) ఉండం కళ్యాణి(21)తడికెళ్లపాడు గ్రామం ఇల్లందు కొత్తగూడెం.పరారీలో ఉన్న నిందితులు:7) కొటేశ్ ఏ లడ్డు 8) కనుకుల బేబీ మూడవ ముఠా 1) వల్లెపు ప్రసాద్(30)హౌసింగ్ బోర్డు కాలనీ భువనగిరి.2) మద్యాల సహదేవ్(35) బాలానగర్ మండలం మహబూబ్ నగర్ జిల్లా.నాలుగవ ముఠా 1.కోడిసే వంశీ కృష్ణ(25)గ్రామం సిరికొండ,మండలం మోతే,జిల్లా సూర్యపేట. 2.కంపాటి హుస్సేన్ (26)గ్రామం సిరికొండ,మండలం మోతే,జిల్లా సూర్యపేట 3.కంపాటి అజయ్ కుమార్(24)గ్రామం సిరికొండ,మండలం మోతే,జిల్లా సూర్యపేట 4. మట్టి సురేష్ తండ్రి(26)గ్రామం సిరికొండ,మండలం మోతే,జిల్లా సూర్యపేట. (ప్రస్తుతం వీరందరూ హైద్రాబాద్ లో నివాసం).నల్గొండ డి.ఎస్.పి. శ్రీ.కె.శివరాం రెడ్డి పర్యవేక్షంలో దొంగల ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుబడి చేసి వ్యవహరించి ప్రతిభ కనపరిచిన, నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్.జితేందర్ రెడ్డి, యం.నాగభూషణ్, కె.కొండల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శాలిగౌరారం,నార్కట్ పల్లి సిఐ కె.నాగరాజు,యస్.ఐలు శివ కుమార్,విజయ్ కుమార్,రవి,రవి కుమార్, సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, వహీద్ పాషా,సూఫీయాన్ అలీ,రామ్ ప్రసాద్,నాగరాజు, సిసిఎస్, కానిస్టేబుల్ అశ్రార్,మహేశ్,వెంకట్ రామ్ ,సాయి ఇతర సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్.పి. ప్రత్యేకంగా అభినందించి ప్రశంశా పత్రాలు అందజేసి రివార్డును ప్రకటించారు.

# నూతన ఎస్సై అనిల్ కుమార్ కి ఆత్మీయ సన్మానం

**-ఏఎస్ఐ నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ రెడ్డికి చిరు సత్కారం**
**-మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న అనిల్ కుమార్ ను గంభీరావుపేటలో ఏఎస్ఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట ఎస్సైగా పదోన్నతి పొంది వెళ్తున్న సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కూర సురేష్ పటేల్ వారిని శాలువాలలో ఘనంగా సన్మానించారు అనంతరం కూర సురేష్ పటేల్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఎస్ఐ అనిల్ కుమార్ కి అందరూ సహకరిస్తారని ఆశిస్తూ తన ప్రతిభకు పోలీస్ శాఖ గుర్తించి ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదర్శ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిరిపురం రవి, సంఘ సభ్యులు పల్లె శ్రీనివాస్, సిరిపురం అంజయ్య, దేశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరం పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

**-నాల చెరువు రమేష్ గౌడ్ ప్రోత్సాహకాలు అందజేశారు.**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,26 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరం పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యునివర్సల్ వాటర్ కెమికల్ లిమిటెడ్ పరిశ్రమ యజమాని , పాఠశాల పూర్వ విద్యార్థి నాల చెరువు రమేష్ గౌడ్ ప్రోత్సాహకాలు అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన సొంత ఖర్చులతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల టాపర్ గా నిలిచిన గుంటూరు భావన అనే విద్యార్థినికి 20000, మండలంలో ద్వితీయ స్థానం సంపాదించిన హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్ కు 15000 రూపాయలు, మూడవ స్థానంలో ఉన్న జగ్గా శ్రీ చరణ్ కు 10000 రూపాయల ఆర్థిక ప్రోత్సాహ్ కాని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సమావేశంలో విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. రాబోవు రోజుల్లో శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు






తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతుల పక్షాన పోరాటం మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు

**-మాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో**



గొల్లపల్లి ఆగస్టు 26 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలోని మంగళవారం వ్యవసాయ మార్కెట్ వద్ద ధర్నా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత తో నెలకొన్న యూరియా కొరత పట్ల పాలకులు దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని ,రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరు బాట పడుతుందని తెలియజేశారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో యూరియా కొరత లేకుండా రైతులు ఇబ్బంది పడకుండా ఉన్నారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులు చెప్పులు లైన్ లో పెట్టి యూరియా కోసం పడిదాపులు కాస్తున్నారని మాట్లాడారు, కెసిఆర్ రైతు పక్షపాతిగా ఉన్నారని , కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ,ఆవుల సత్యం, నక్క శంకరయ్య,నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, కనుకు%శీ%ట్ల,లింగారెడ్డి , బలభక్తుల కిషన్, నల్ల శ్యామ్, కొక్కుల భూమయ్య,చెవుల రవీందర్, అవారీ చందు,అశోక్ రావు, బోల్లం భోజనపు శ్రీనివాస్ ,కచ్చు కొమురయ్య ,సామల వీరస్వామి, రైతులు మహిళలు మండలపార్టీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 26



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గిరిజన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కొరకు అంచనాలను తయారు చేయడానికి జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం అక్సాయిపల్లి , బోదరి నక్కల చెరువుగూడెం, దుబ్బలగూడెం గ్రామాలలో అభివృద్ధి పనుల కొరకై ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.జిల్లాలోని గిరిజన గ్రామాలు,తండాలలో అవసరమైన సీసీ రోడ్లు,బీటీ రోడ్లు,డ్రైనేజీలు, పాఠశాల భవనాలు,అంగన్వాడీ సెంటర్లు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి,అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్,డిపిఓ మదన్,పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై అనిల్ కుమార్ పదోన్నతి పొందిన ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లకు ఆత్మీయ సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ ఏఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎస్సై గా పదోన్నతి పొంది సిద్దిపేట కు బదిలీగా వెళు న్న శ్రీనివాస్ రెడ్డి లను బిఆర్ఎస్ నాయకులు కలసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు సన్మానించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, మాజీ ఎంపీటీసీలు ఎగదండి స్వామి, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, దమ్మన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొలనూరి వేణు, మైనార్టీ అధ్యక్షులు వహీద్, సీనియర్ నాయకులు కూర సురేష్, నాయకులు దేశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి విగ్రహాలను ప్రోత్సహిద్దాం




నేరేడు చర్ల : ఆగస్టు 26 తెలంగాణ పత్రిక

పి ఎం శ్రీ నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎర్త్ క్లబ్,యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి విగ్రహాలను ప్రోత్సహిద్దాం అనే నినాదం తో పుడమి నాయకులు వర్షిని, దిల్షాద్ ,పునీత్, గణేష్, అబ్దుల్ సమీద్, దీక్ష, మానస, దీపిక మరియు పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పి ఓ పి) విగ్రహాలను నదులు, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. ఆ విగ్రహాల్లో వాడే కెమికల్ రంగులు నీటిని కలుషితం చేసి, చేపలు మరియు జలచరాల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్నాయి. చివరికి ఇది మనిషి ఆరోగ్యానికే హానికరమవుతుందని అన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరిస్తూ మట్టి విగ్రహాలు నీటిలో కరిగిపోవడం వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని, మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలందరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను మాత్రమె వినియోగించాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో భాగస్వాములు కావాలని విద్యార్థిని విద్యార్థులకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య, పుడమి నాయకులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్ పై నుంచి పడి వ్యక్తి మృతి

గుండాల 26 ఆగస్టు( తెలంగాణ పత్రిక )



గుండాల మండలం అంబాల గ్రామ పరిధిలోని బిక్కేరు వాగులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులోని నేరేడుమెట్ కు చెందిన చీర బాలరాజు (53) రెండు రోజుల క్రితం హైదరాబాదు నుండి బస్సులో మోత్కూరుకు వచ్చాడు.. అక్కడ నుండి ఆత్మకూర్ (యం) మండలం పారుపల్లి గ్రామంలో మృతుడి అత్తగారి బావి వద్ద మైసమ్మ పండగకు అంబాల శివారు నుండి కాలినడకన వెళ్తున్నాడు...అంబాల - మోదుబావిగూడెం వెళ్లే దారి మధ్యలో బిక్కేరు వాగుపై ఉన్న చెక్ డ్యాం పైనుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు... చుట్టూ చుట్టుప్రక్కల రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.. పోలీసులు మృతదేహాన్ని పంచనామా చేసి ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, మృతుడి కుమారుడు చీర నర్సింహా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తేజంరెడ్డి తెలిపారు...

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాత్రికేయులు

-మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26

సమాజాభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర పనితీరు ప్రముఖమైందని మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పేర్కొన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం అధ్యక్షుడు అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్ చారి, కోశాధికారి నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలు పల్లె శ్రీనివాస్ బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులు సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి ఏడబోయిన శంకర్ రమేష్ గణేష్, కార్యవర్గ సభ్యులు ఎడబోయిన నారాయణ షేక్ షబ్బీర్ మిట్టపల్లి బాలరాజు భరత్ తోక దేవదాస్ లను అయన శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పత్రికలు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తాయన్నారు. వాస్తవాలను తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలియజేయడం కీలకం కావాలన్నారు.

# ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయని వి- ఫామ్ పరిశ్రమ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలి

-కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న వి ఫామ్ యజమాన్యం

-పరిశ్రమ ముందు ఆందోళను సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత..

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

సదాశివపేట,ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక)





సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలో ఉన్న వి ఫామ్ పరిశ్రమ యజమాన్యం కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని, సరిపడా వేతనాలు ఇవ్వడం లేదని కనీస సౌకర్యాలు అయిన ఈఎస్ఐ పిఎఫ్ కూడా కార్మికులకు అమలు చేయడం లేదని తక్షణమే ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయని వి ఫార్మ్ పరిశ్రమ యజమానియం పై కఠిన చర్యలు తీసుకొని పోలీస్ కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ జీవో నెంబర్ నాలుగు ప్రకారం వేతనాలు ఇవ్వాలని కంపెనీ గేటు ముందు ఆందోళన నిర్వహించి యజమాని ప్రతినిధులకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వీ ఫామ్ పరిశ్రమ యజమాన్యం అతి కిరాతకంగా కార్మికుల పట్ల ప్రవర్తిస్తుంది అన్నారు చాలీచాలని జీతాలతో కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుంది అన్నారు. మహిళా కార్మికులతో పని చేయించుకుని సరిగా వేతనాలు ఇవ్వడం లేదు అన్నారు . అనేక సంవత్సరాల నుంచి కార్మికులకు పదివేలు 11 వేల రూపాయలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారు ప్రభుత్వం నిర్ణయించిన జీవో నాలుగు ప్రకారం ప్రతినెల కార్మికునికి 23589 రూపాయలు , ప్రతి రోజుకు 907 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసలు ఈ పరిశ్రమలో ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు లేవు, ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయకుండా కంపెనీ ఏ విధంగా నడుస్తుందో అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు తక్షణమే వి ఫామ్ యజమాన్యంపై ఈఎస్ఐ పిఎఫ్ అధికారులు తనిఖీ నిర్వహించి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాల కార్మికులతో కూడా ఈ కంపెనీలో పని చేయించుకుంటున్నారు. క్యాంటీన్ సౌకర్యం ఉండదు బోనస్ లేదు లీవ్లు లేవు అని అన్నారు. ఇప్పటికైనా యజమాన్యం కార్మికుల యొక్క కనీస సౌకర్యాలైన జీవో 4 ప్రకారం ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన యజమానియా అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్, అంజయ్య, మల్లేశం, రమేష్, అనిల్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 26 ఆగస్టు( తెలంగాణ పత్రిక )

వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను నిశితంగా పరిశీలించారు.

తనిఖీ సందర్భంగా వైద్యులు,నర్సింగ్ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్ , ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సేవలలో ఎలాంటి లోపం జరగరాదని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, మందుల పంపిణీ, హాజరు రికార్డులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ సక్రమంగా నిర్వహించబడుతోందో లేదో తనిఖీ చేశారు. టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను మరింత విశ్వాసంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా, జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ



ప్రాథమిక వైద్య సదుపాయాలు మెరుగుపరిచి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 29 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 26

ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్నవి. గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు నిర్మాణం చేపట్టలేదు.ఎలాంటి బేధాలు లేకుండా స్యాచురేషన్ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణ కార్యక్రమం అమలు జరుగుతుందని అన్నారు. ఆడంబరాలకు పోకుండా ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల గృహ నిర్మాణం మంజూరు తో 600 చదరపు అడుగులలో గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలో ఇల్లు లేని ప్రతి కుటుంబాన్ని ఇంటి వారిని చేసే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.ఈ ప్రాంతమంతా ముదిరాజ్ సామాజిక వర్గం నివసించే ప్రాంతం.ఈ ప్రాంతంతో నాకు ఉన్న



అనుబంధం అందరికి తెలిసినదే. ఆ రోజు ఈ ప్రాంతానికి బడి,దగ్గులమ్మ గుడికి స్థలాన్ని కేటాయించాను. కమ్యూనిటి భవనానికి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించాను.గతంలో నూకపల్లి ప్రాంతంలో స్థల సేకరణ చేసి 4000 ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను.తదుపరి కాలం నాకు అదృష్టం బాగా లేక ఓటమి కావడం తెలంగాణ ఉద్యమ సమయం కావడం తదుపరి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం రాష్ట్రంలో బిఅర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం గృహ నిర్మాణ కార్యక్రమం నిలిచిపోయింది.నూకపల్లి అర్బన్ కాలనీలో మిగిలి పోయిన వివిధ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముఖ్యమంత్రిని కలిశాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూకపల్లి అర్బన్ ఇంటి నిర్మాణం కోసం 52 కోట్లు కేటాయించారు. త్వరలోనే గృహ నిర్మాణ కార్యక్రమానికి మంజూరు చేస్తారు.ఈ ప్రాంతంలో రహదారి సమస్య ఉంటే నేను చొరవ తీసుకుని రహదారి సమస్యను పరిష్కరించాను.భవిష్యత్ లో ఏ సమస్య ఉన్న మీ అందరికీ తోడుగా ఉంటా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు నాంచారి రాజు,యువజన కాంగ్రెస్ నాయకులు భీరం రాజేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిఐ, ఎస్ఐ లను సన్మానించిన బౌద్ధ సంఘం నాయకులు

వాంకిడి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):-

భారతీయ బౌద్ధ మహాసభ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంఘం నాయకులు మంగళ వారం వాంకిడి మండల సి.ఐ. సత్య నారాయణ, ఎస్సై దుర్గం.మహేందర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. వాంకిడి మండల సి.ఐ సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిదనప్పటి నుండి మండల ప్రజలతో మమేకమై అనేక కేసులు చాకచక్యంగా వ్యవహరించి తనదైన శైలిలో పరిష్కరించి నందుకు సన్మానించి నట్లు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. అదేవిధంగా వాంకిడి మండల నూతన



ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం మహేందర్ ను సైతం కలిసి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.వాంకిడి మండలంలో అధిక శాతం గిరిజనులు, దళితులు,వెనుకబడిన తరగతుల చెందిన ప్రజలు ఆర్థికంగా,విద్యా పరంగా వెనుక బడిన వారు ఉన్నందున వారి సమస్యలను మానవతా దృక్పథంతో సానుకూలంగా పరిష్కా రించాలని నూతన ఎస్సై దుర్గం మహేందర్ ని కోరారు. భారతీయ బౌద్ధ మహాసభకు చెందిన బౌద్ధ గురూ భంతే భరద్వాజ్, మండల భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి,బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, మరియు బౌద్ధ ఉపాసకులున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక ను సరఫరా

సంగారెడ్డి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుక ను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్ ల ఏర్పాటు . సాండ్ బజార్ ప్రారంభోత్సవం – ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా పరిధిలో,ఆందోల్ నియోజకవర్గం లో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట – జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో



సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TGMDC) ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది. ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు. ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు సాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు.



లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు. సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా , జిల్లా అదనపు ( స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా. మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , హౌసింగ్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# జడ్పీటీసీ వేట....!

**-మల్లగుల్లాలు పడుతున్న పార్టీలు.**
**-నేనే గెలుస్తా స్వతంత్ర అభ్యర్థి ధీమా...**
**-ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.**

మణుగూరు ఆగస్టు 26, తెలంగాణ పత్రిక.

జడ్పీటీసీ ఎన్నికలు ఆ రెండు పార్టీలకు పేద్ద తలనొప్పిగా మారాయి.. అంతో ఇంతో ఖర్చు చేసి ఓట్లు దండుకుంటారు కాబోలు, ఇంతకీ అభ్యర్థి ఎవరనేది ఆయా పార్టీలకు చిక్కుముడి ప్రశ్నగా మారింది. మండలం మొత్తం ముప్పై వేల జనాభా కలిగిన మణుగూరు లో కనీసం ఓటర్ల నుండి 20వేల ఓట్లు అభ్యర్థి దక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న ఇప్పటివరకు ఆయా పార్టీలు చీమకుట్టినట్లు వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రస్తుతం అభ్యర్థి వేటలో ఆయా పార్టీలు వేటాడుతుంటే అందరి వాడుని నేనే అంటూ ఒక సామాజిక సేవ నాయకుడు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతూ జడ్పీటీసీ ఎన్నికల్లో నేను ఖచ్చితంగా గెలుస్తానని తనకు ప్రజల మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేస్తుండటంతో మిగతా పార్టీలలో



చర్చనీయాంశంగా మారింది. మణుగూరు జడ్పీటీసీ ఎన్నికల అభ్యర్థి ఎవరనేది మండల ప్రజలకు ఊహకందని ఆలోచనగా మిగిలిపోయింది. ఈ సందర్భంగా తాత్కాలికంగా ఆయా పార్టీలు, స్వతంత్రులు చాప కింద నీరులా ప్రచారం కొనసాగిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు ప్రతిపక్ష పార్టీగా వ్యవహరిసున్న బీఆర్ఎస్ కు ఇప్పటి వరకు అభ్యర్థి లేకపోవడంతో మణుగూరు జడ్పీటీసీ అభ్యర్థి ఎవరన్నది ఆయా పార్టీలు ఇంతవరకు అధికారికంగా ప్రకటించక పోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పదుల సంఖ్యలో బాధితులకు అపనహస్తం అందిస్తు ప్రజల మనిషిగా పేరు తెచ్చుకుంటున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జడ్పీటిసి అభ్యర్థిగా బరిలో ఉంటానని ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీ అర్ ఎస్ పార్టీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జడ్పీటిసి అభ్యర్థి వేటలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. అభ్యర్థి గెలుపు బాటలో విజయదుందుభి మ్రోగించే దిశగా తిరుగులేని అభ్యర్థిని బరిలో గెలుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమై నప్పటికీ అధికార పార్టీ అభ్యర్థి గెలుపు కోసం స్థానిక ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తారని తద్వారా తప్పకుండా అభ్యర్థి విజయం సాధిస్తారని అధికార పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అసలు మణుగూరు జడ్పీటిసి అభ్యర్థి ఎవరు అనేది తెలిస్తే ప్రజలే తీర్పునిస్తారన్నది వాస్తవం, వేచి చూద్దాం.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

**-జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 26 ఆగస్టు( తెలంగాణ పత్రిక)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా



జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతుల పంపిణీ కార్యక్రమం

భిక్నూర్, ఆగస్ట్ 26 ( తెలంగాణ పత్రిక )

బిక్నూర్ పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు మండలాల్లో మట్టి వినాయక గణపతిలను టోకెన్ పద్ధతిలో పంపిణీ చేయడం జరిగింది. చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాల నుండి తాము ఏర్పరచుకున్న లక్ష్యాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణ కొరకై ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తగ్గించడానికి తమ వంతు కృషిగా మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి కేవలం 20 రూపాయలకే అందజేస్తూ పర్యావరణ సంరక్షణలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారు. టోకెన్ తీసుకున్న ప్రతి సభ్యులకి మట్టి గణపతిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.




# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించినలిఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమరం సత్యవతి కోటేష్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 26 :-

అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలోని యాపాలగూడ గ్రామంలో మంగళవారం రోజునా ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమరం సత్యవతి కోటేష్ మాట్లాడుతూ... మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఈ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందని అన్నారు. పోయిన ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయినా అన్నా హామీలను తూచా తప్పకుండా పాటిస్తూ అందరినీ అభివృద్ధి బాటల వైపు నడుస్తున్న ప్రభుత్వమే మన కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అవకాశాలు జరగకుండా పటిష్టంగా ఇండ్ల పనులు చేపట్టి నిరుపేదలకు ఇవ్వడమే కాకుండా వారికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వమే మన కాంగ్రెస్ ప్రభుత్వం అని కొని ఆడారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి..

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 26 ఆడిచర్ల రమేష్ తెలంగాణ పత్రిక



పెద్దపల్లి పట్టణానికి చెందిన బీ.ఆర్.ఎస్.నాయకుడు,8 వార్డు అధ్యక్షులు వద్దేపల్లి తిరుపతి తల్లి బాణమ్మ అనారోగ్య కారణాల వలన వారి స్వగ్రామం కన్నాలలో ఇటీవల మృతి చెందగా, మంగళవారం వారి కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి,బాణమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,చొప్పరి అన్వేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ కోసం కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష



వాంకిడి, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట భారతీయ జనత యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ రెండవ రోజు ఆమరణ నిరాహార దీక్ష ను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భం గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గోవిందరావు గారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనగిరి సతీష్ బాబు గారు దీక్ష ప్రాంగణం వద్దకు చేరుకొని ఎలగతి సుచిత్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు పలికారు. అనంతరం రాష్ట్ర ,జిల్లా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ, పేద ప్రజలకు అన్యాయం చేస్తూ, కాంగ్రెస్ నాయకుల మోచేతి నీళ్లు తాగే కొంతమంది ఆర్థికంగా స్థిరపడిన వారికి, భూస్వాములకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేశారని ఈ సమస్యను విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీక్షలో భారతీయ జనతా పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు చీదర్ల నరేష్ ,బీ.జే.వై.ఎం వాంకిడి మండల అధ్యక్షుడు మండోకర్ వికాస్ మరియు బీజేపీ జిల్లా ,మండల నాయకులు కార్యకర్తలున్నారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం

వాంకిడి, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు వాంకిడి మండల కేంద్రం లోని హనుమాన్ ఆలయం వద్ద ఉదయం 10 గంటలకు జిల్లా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని కొమురం భీం జిల్లా జాగృతి అధ్యక్షులు కిరిమిల్ల వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



# బోథ్ గ్రంథాలయాని పరిశీలించిన

-అదిలాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మెన్

-గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మల్లెపూల నర్సయ్యలిమార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు భోజారెడ్డి బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మెన్ గొల్ల రాజు యాదవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 26 :-

అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని స్థానిక గ్రంథాలయం ను మంగళవారం రోజున అదిలాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనకు వ్యవసాయ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చేతుల మీదగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెల్కె పాండురంగ్, మెరుగు భోజన్న, యం యాన్ దాష్, కురుమె మహేందర్, మాజీ ఎంపీటీసీ బారే నాగేందర్, బొజ్జ సాయిన్నా,దొర రాజశేఖర్ మరియు కాంగ్రెష్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంట కోతకు గురైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 26 :-

అదిలాబాద్ జిల్లాబోథ్ నియోజకవర్గం సిరికొండ మండలం లో అకాల వర్షాలకు వరదలకు కొట్టుక పోయిన(చిక్ మాన్) వాగు పరిసరాల కోతకు గురైన పంటలను చూసి నష్టం ఎన్ని ఎకరాలు అయ్యింది ఏ ఏ పంటలు పోయినాయి మరియు రైతు భూములను గుర్తించి సర్వే పూర్తి చెయ్యాలని స్వయంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా రైతుల తో ముక ముఖి గా అక్కడి రైతులు అశోక్,స్వామి, ఇబ్రాల్ అడిగి తెలుసుకున్నారు మరియు సిరికొండ లో పాక్స్ సబ్ సెంటర్ గోడౌన్ ను పరిశీలించి అక్కడ యూరియా కొరత ఉందని తెలిసి త్వరలో యూరియా అందుబాటులోకి తేవాలని ఎడిఎ, ఎ ఓ. వ్యవసాయ అధికారులను ఆదేశించారు కలెక్టర్ వెంట మండల తహసీల్దార్, ఎంపీడీఓ అధికారులు రైతులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు షేక్ ఇమామ్, మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘురామ్, కంచం లక్ష్మన్, మాజి సర్పంచ్ అనిల్, ఏఎంసీ డైరెక్టర్లు చోవాన్ ప్రకాష్, దుర్వ ఆనంద్ రావు, బొడ్డు దత్తు, రషీద్,యాదవ్ రావు,తోకల రాజు, భారీక్ రావు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ షెడ్డు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



భిక్నూర్, ఆగస్ట్ 26 ( తెలంగాణ పత్రిక )

బికనూర్ పట్టణ కేంద్రంలోని కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద బచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి గణపతి నవరాత్రుల ఉత్సవాల కోసం ప్రజల కోసం ఏర్పాటు చేసినటువంటి షెడ్డు ప్రారంభించడానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ప్రజల అభీష్టం మేరకు వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్కటిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలియజేశారు. అందరి సహకారంతో ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తామని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ఇలా ఫౌండేషన్ల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని సహాయం చేయడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి సంక్షేమ పథకం ప్రజల వద్దకు తీసుకొస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తునికి వేణు అందే దయాకర్ రెడ్డి రామచంద్రం పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. బిక్నూర్ పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీని పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు వీడుతున్నారు పట్టణ కేంద్రంలో పార్టీ ప్రాబల్యం కోల్పోతుంది అన్న పుకార్లు షికార్లు చేస్తున్న సమయంలో మళ్లీ పట్టణ కేంద్రానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వచ్చి ప్రారంభోత్సవంలో పాల్గొనడం దానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం లాంటివి చూస్తుంటే భారీ ఎత్తున వలసలు కేవలం ఊహ జనీతమే అనిపిస్తుంది.

# రజక ఫెడరేషన్ చైర్మన్ నియమించి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

-రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్

నేరేడుచర్ల: ఆగష్టు 26 తెలంగాణ పత్రిక



కష్టపడి సాధించుకున్న బంగారు తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి గత ప్రభుత్వాన్ని ఇప్పుడున్న ప్రభుత్వాన్ని అనేక సార్లు వినతుల ద్వారా ప్రెస్ మీట్ల ద్వారా రజక ఫెడరేషన్ చైర్మన్ ను నియమించి 1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాలను కోరడం జరిగింది కానీ ఇంతవరకు చైర్మన్ ను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీనుఅన్నారు. మంగళవారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ప్రజాసంక్షేమ ప్రభుత్వంలో రజక కులవృత్తిదారులకు న్యాయం జరగాలంటే ఫెడరేషన్ చైర్మన్ ను నియమించి 1000 కోట్లు నిధులు కేటాయించాలని, రజకులు ఈనాటికీ వివక్షతకు గురవుతున్నారని, ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన అంధకారంలోకి నెట్టబడుతున్నారే తప్ప వారి అభివృద్ధికి తోడ్పాటు కృషి చేయడం లేదని, రజకులు ఈనాటికి వెనుకబాటుతనం, వివక్షకు గురవుతున్నారని, అరకుర దోబి ఘాట్ల నిర్మాణం వాటి అభివృద్ధికి బడ్జెట్ లోపం అనేక వసతులతో రజకులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారికి ఫెడరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసి, బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

దేవరుప్పుల, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):



భూభారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ వెంటనే పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి పయ్యావుల బిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ ఆదేపు ఆండాలుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 15 వరకు భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో భూ భారతి సదస్సులలో సుమారు 21,018 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కానీ జిల్లాలో కేవలం 653 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం చేశారని తెలిపారు. దేవరుప్పుల మండలంలో 2321 మంది దరఖాస్తు చేసుకుంటే ఒక్కరి సమస్య కూడా పరిష్కారం చేయలేదని, మిగిలిన సమస్యలను గాలికి వదిలేశారన్నారు. ఇప్పటికే ధరణి, భూ భారతి లలో దరఖాస్తు చేసుకున్న 21,018 మంది రైతులకు వెంటనే ప్రాసెస్ చేసి పాస్ పుస్తకాలు అందించాలన్నారు. రైతుల సమస్యలపై పట్టింపులేని ధోరణి మానుకుని, రైతుల ఇబ్బందులను తక్షణం పరిష్కరించాలన్నారు. ప్రతి పనికి చేతులు తడిపితేనే తహసిల్దార్ కార్యాలయంలో పని జరుగుతుందని అట్టి దళారి వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతుల సమస్య పరిష్కరించకపోతే, రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టర్, ప్రజా భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాటో శ్రీను నాయక్, జాటోత్ రాములు , జాటోత్ నరసింహ భువనగిరి నరసయ్య. కమ్మం పాటి యాదయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను తయారు చేసుకుందాం...పర్యావరణాని కాపాడుకుందాం

- శుద్ధతో నిర్మించే విగ్రహాలకు మక్కువ చూపకండి రసాయన పదార్థాలతో నీటిని కాల్షియం చేయకండి...

-మన భవిష్యత్తు మన చేతుల్లో కలిసికట్టుగా సాగుదాం...

-ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా, ఆచి శ్రీ నివాస్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 26 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంగళవారం రోజునా ఇచ్చోడలో మట్టితో వినాయక ప్రతిమల తయారీపై ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సృజనాత్మకంగా మట్టి వినాయక మూర్తులను తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస మాట్లాడుతూ..... పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక మూర్తులను పూజల్లో వినియోగించుకోవాలి. కృత్రిమ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి)తో చేసిన మూర్తులు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. అందువల్ల మట్టి మూర్తులే మన సంప్రదాయానికీ, పర్యావరణానికీ అనుకూలం" అని సూచించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించగా, సమన్వయకర్తగా సరితరాణి వ్యవహరించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని తమ శిల్పకళా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సరస్వతి, డాక్టర్ మురళి, విజయ్ కుమార్, టి. నర్సయ్య, డాక్టర్ మధు, ప్రభాత్ కుమార్, దయాకర్, బాలకృష్ణ, సుభాష్, విజయ లక్ష్మి తదితర అధ్యాపకులు అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇస్పూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే







-పనుల జాతరలో పాత పనులే కొత్తగా ప్రారంభం

-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 26 :-

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనుల జాతరలో భాగంగా నెరడిగొండ మండలంలోని ఇస్పూర్ గ్రామంలో నిర్వహించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ మరియు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి గ్రామస్తులు సన్మానించారు. అనంతరం కార్మికులు 100 రోజుల పని పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేదని దీనిని కేసీఆర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేశారని అన్నారు. పనుల జాతరలో పాత పనుల ప్రారంభోత్సవాలే ఉన్నాయని కొత్త పనులు మంజూరు చేసి కార్యక్రమం పెడితే బాగుండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ రాజ్ ఈఈ, ఆడిషినల్ పీడీ,డీఈ,ఏఈ,ఎంపిడిఓ, తహశీల్దార్ నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి, రమేష్, నానక్ సింగ్, రాజు, సవాయిరాం, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గులాబ్, భారత్ తదితరులు ఉన్నారు.

# పెన్షనర్లకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-మానుకోట జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యదర్శి రుద్ర తిరుపతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్ట్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, మంగళవారం రోజున స్థానిక గూడూరు మండల పరిధిలోని, అప్పరాజుపల్లి గ్రామంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ ఆధ్వర్యంలో, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మానుకోట జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి, ఎం ఆర్ పి ఎస్. రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు 4000 రూపాయలు చేయూత పింఛన్లు పెంచి ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని, ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటినా, నేటికీ అమలు చేయలేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ పెన్షన్ లను వెంటనే అమలు చేయాలి. గత కొన్ని నెలలుగా ప్రజాపాలనలో వివిధ ప్రభుత్వ శాఖల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు చేయూత పెన్షన్ ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వాటిని వెంటనే మంజూరు చేసి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. సెప్టెంబర్ 9 చలో హైదరాబాద్ లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో, ఎల్బీ స్టేడియం లో వికలాంగుల మహా గర్జనకు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలు చేయూత పింఛన్ దార్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో మానుకోట జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు బుడిగె శ్రీరాములు, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల మహిళా అధ్యక్షురాలు కాంపాటి కళావతి, మండల కార్యదర్శి ఒరే పద్మ, ఎల్లయ్య, సమ్మక్క, రామచంద్రు, బుచ్చయ్య, చక్రు, నాగమ్మ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి

**-ఉత్పత్తిలో వెనుకబడిన వారు వేగం పెంచాలి**

**-ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్,జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల ఆగష్టు 26 (తెలంగాణ పత్రిక)**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు.ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా,చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్,వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు.ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు.మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు.దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు.పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు.దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు.దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని,మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు.వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యుత్,జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు.ఆట సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు.సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు,ఏడీ రాఘవరావు,అధికారులు,సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీ టు పీజీలో బోధన సామాగ్రి మేళా కార్యక్రమం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26**



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల పరిధిలో మంగళవారం రోజున కేజీ టు పీజీ ఆవరణలో జెడ్పిహెచ్ఎస్ (బి)టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం)నందు మేళా జరిగింది.ఇందులో భాగంగా మండల పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారు తయారు చేసిన సృజనాత్మక వస్తువులను ఇక్కడ జరిగిన మేళా లో ప్రదర్శన చేసి వాటి గురించి చక్కగా వివరించడం జరిగింది, ఇట్టి మేళాను మండల విద్యాధికారి, ఎస్ గంగారం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్ సి స్టాఫ్, సిఆర్పిలు,విద్యార్థులు సందర్శించడం జరిగింది ప్రదర్శన నుండి తెలుగు ఫస్ట్ ఎంఆర్పిఎస్ సముద్ర లింగాపూర్, సెకండ్ గంభీరావుపేట్ గాంధీ,ఇంగ్లీష్ నుండి ఫస్ట్ గంభీరావుపేట్ గాంధీ, సెకండ్ దమ్మన్నపేట గణితం నుండి ఫస్ట్ మల్లారెడ్డిపేట, సెకండ్ నాగం పేట పరిసరాల విజ్ఞానం నుండి ఫస్ట్ ముచ్చర్ల, సెకండ్ గోరంటాల

ఉర్దూ నుండి ఫస్ట్, సెకండ్ గంభీరావుపేట ఉర్దూ మీడియం పాఠశాలలు జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి ఎస్ గంగారం తెలిపారు.

# జీవితం లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలని

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. విద్యార్థులకు సూచించారు.**

**ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్ 26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**





మంగళ వారం కన్నాయిగూడెం మండలం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు ఒకే తరగతి గతిలో కూర్చబెట్టి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అప్పటికే 10 తరగతిలో ఉపాధ్యాయుడు సోషల్ స్టడీస్బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి , ఆరోగ్య కేంద్రంలోని జనరల్ ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఉద్యోగులు నిర్దేశిత, హెడ్-క్వార్టర్లలో ఉండి, ప్రజల అనారోగ్య సమస్యలు, వర్షకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి , సేవలు అందించాలని, జనరల్ ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, వైద్యాధికారి, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు. జనరల్ ఓపి రిజిస్టర్ ను పరిశీలించి, ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు ఎంతమంది వస్తున్నారని, జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేయాలని, వర్షా కాలానికి సరిపడే మలేరియా డెంగ్యూ ఆర్ డి టి కిట్లు మరియు మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని, లేని ఎడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి మందులనుసమకూర్చుకోవాలని వైద్యాధికారునికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎం పి డి ఓ సాజిద, హెడ్మాస్టర్ రాజ శేఖర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుడు డాక్టర్ అభినవ్, ఉపాధ్యాయులు నరేష్, కోటయ్య, లక్ష్మయ్య , విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుదాం

**-ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ**

**తెలంగాణ పత్రిక ఆగష్టు 26అశ్వారావుపేట టౌన్**



అశ్వారావుపేట మండలం వినాయకపురం తిరుమలకుంట గ్రామంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పింగళి నాగరాజు మట్టి గణపతి విగ్రహాలను స్థానికలకు అందచేశారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా గణేశ చతుర్థి సందర్భంగా రసాయనాలతో తయారైన విగ్రహాలు నదులు, చెరువులలో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే ఇలాంటి హానికరమైన చర్యలకు ముగింపు పలికి, మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 17యాళ్లుగా ప్రతి సంవత్సరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ గొప్ప విషయం అని ప్రశాంశించారు. అలాగే పండుగలను ఆనందంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవడమే కాకుండా, ప్రకృతిని రక్షించే విధానంలో నిర్వహించడం సమాజానికి మేలు చేస్తుందని సూచించారు. పూజ అనంతరం మట్టి విగ్రహాలను ఇంటి ఆవరణలోనే లేదా చెట్ల పొదల్లో నిమజ్జనం చేయడం వల్ల సహజ వాతావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలు సుఖంగా జీవించాలంటే ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి అని స్పష్టం చేశారు. నిబంధనలకు లోబడి నిమజ్జనం చేయాలి అని ప్రజలకు తెలియపరిచారు కార్యక్రమంలో పాల్గొన్నా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి శీమకుర్తి రవి కిరణ్,T6న్యూస్ లోకం అశ్విని కుమార్ ప్రింట్ మీడియా ప్రతినిధి శీమకుర్తి శ్రీనివాసరావు,కృష్ణారెడ్డి ,ప్రసాద్,మురళి, రాజేష్,పొట్ట రాజులు తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి శిక్షణతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలోను యువత నిష్ణాతులు కావాలి

**-శిక్షణ కేంద్రాల్లోనే యువత నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.**

**-యువత సేవా భావం అలవర్చుకోవాలి.**

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**




**రాయికల్ ఆగష్టు 26(తెలంగాణ ప్రతిక):**

రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో నిరుద్యోగ యువతకు జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగ యువత కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చేన్నమనేని విద్యాసాగర్ రావు, జిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశయాలతో స్థాపించిన ఈ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సేవలు అమోఘం అని కొనియాడారు.పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జ్ ఏ.ఎం.రాజురెడ్డి, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్,ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి,ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్,నాగేంధర్,చిరంజీవి,కృష్ణవేణి,వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, స్థానిక నాయకులు, యువతీ,యువకులకు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గం మొదలైన పనుల జాతర లో పొలంబాట పనులు



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 26 :-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల రైతుల సౌకర్యం కొరకై మంగళవారం రోజు బోథ్ శివారులో పొలంబాట లో భాగం గా రావుల భూమారెడ్డి చేను నుండి కట్టూరి గుండయ్య చేను వరకు 15 లక్షలు అలాగే పి. నారాయణ రెడ్డి చేను నుంచి సింగం భోజరెడ్డి చేను వరకు 10 లక్షల మొరం రోడ్డు పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఎంపీడీఓ రమేష్, సెక్రటరీ అంజయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ వ్యవసాయదారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది.

# అప్పుల బాధతో యువకుడి మృతి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగారం గ్రామానికి చెందిన రాయరింగ్ సతీష్ తండ్రి వెంకటయ్య వయస్సు 35 సంవత్సరాలు అతను 3 నెలల క్రితం అప్పుచేసి బోర్ వేయగా నీళ్లు పడకపోగా 8 నెలల క్రితం లోన్ తీసుకొని వరి కోత మిషన్ తీసుకున్నాడు అప్పు పెరిగి ఆర్థిక సమస్యలు ఎక్కువ కావడంతో జీవితంపై విరక్తి చెంది 21 08 2025 రోజున గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 8:36 గంటల సమయంలో చనిపోయాడని మృతిని భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భక్తిశ్రద్ధలతో గణనాథుని వినూత్న ప్రదర్శన

**-ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ ( CBSE ) స్కూల్ నందు వినూత్నంగా బొజ్జ గణపయ్యను ప్రదర్శించిన విద్యార్థులు.**

అల్లంపూర్/ఎర్రవల్లి ఆగస్టు, 26 (తెలంగాణ పత్రిక)



జోగులంబగద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకాఎర్రవల్లి మండల కేంద్రంలోని:

శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు విద్యార్థులు కొత్త ఆలోచనలతో బుజ్జి గణపయ్యను విద్యార్థులందరూ గణపయ్య ఆకారంలో కూర్చుని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయులు అతి ముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగ అని పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి జరుపుకుంటారని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియపరిచారు. ఇట్టి బుజ్జి గణపయ్యను చూసిన పాఠశాల చైర్మన్ ఆనందం వ్యక్తం చేసి విద్యార్థులందరినీ అభినందించారు అదేవిధంగా చిన్నారులు మట్టి వినాయకుని చేసి పర్యావరణాన్ని కాపాడాలి పరిరక్షించుకోవాలి మనమందరం బాగుండాలనే ఉద్దేశంతో చిన్నారులు చేసిన చిన్నచిన్న గణనాథులను చూసి మురిసిపోయారు వీరికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియపరచి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని,వైస్ ప్రిన్సిపాల్ మహిమ అధ్యాపక బృందం సువర్ణ,రేణుక, రుక్సానా, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక,లాలు, నరేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సినిమా సందర్శన




కామారెడ్డి, ఆగస్ట్ 26 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి లోని శ్రీ చైతన్య స్కూల్ చదువులతోపాటు పిల్లలకు కావలసిన నైపుణ్యం అందించడానికి ప్రిన్సిపల్ జెస్సిక సూచనల మేరకు ప్రముఖ నటుడు ప్రభుదేవా నటించిన మిస్టర్ భూతం కామారెడ్డి దర్శన్ థియేటర్లో చూపించడం జరిగింది సినిమా చూసిన తర్వాత పిల్లలు ఆనందంతో వాళ్ళ వాళ్ల ఆనందాన్ని పంచుకున్నాను సమాజంలో జరుగుతున్న విషయాలు కళ్లకు కట్టినట్టుగా సినిమాలో చూపించినట్టు పిల్లలకు అర్థమయ్యే విధంగా సినిమా ఉంది అని చెప్పుకొచ్చారు ఎదుటివారిని కించపరచకూడదని అందరితో స్నేహభావంతో ఉండాలి వాళ్ల కుటుంబాలతో ఎలా ఉండాలో సినిమా చూసిన తర్వాత మాకు ఇంకా బాగా తెలిసిందని పిల్లలు తెలియజేశారు. దీనిలో స్కూల్ ఇంచార్జ్ జయశ్రీ ఉపాధ్యాయులు దాదాపు 220 విద్యార్థి విద్యార్థినులు సినిమా వీక్షించారని తెలియజేశారు.

# స్పందించిన నీటిపారుదల అధికారులు

**-రెండవసారి రెడ్డిపల్లి చెరువు మత్తాడికి మరమత్తులు..**



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 26 ( తెలంగాణ పత్రిక).


తెలంగాణ పత్రిక

నీటిపారుదల అధికారుల నిర్లక్ష్యం

తెలంగాణ పత్రిక దినపత్రికలో ఆగస్టు 24 తేదీన నీటి పారుదల అధికారుల నిర్లక్ష్యం..రెడ్డిపల్లి చెరువుకు మళ్లీ గండి..అని శీర్షిక పై వార్తా పత్రికలో ప్రచురితం కాగా, నీటిపారుదల అధికారులు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టారు. మంగళవారం హుజురాబాద్ డివిజన్ డి ఈ ఆధ్వర్యంలో, ఏఈ సూచనతో, ఇరువురు అధికారుల సమక్షంలో సంబంధిత లష్కర్లు సంచులలో ఇసుక నింపి, గండి ఏర్పడ్డ ప్రదేశంలో ఇసుక సంచులను వేసి, సాగునీరు చెరువు నుండి బయటికి వెళ్లకుండా, గండి ని పూడ్చడం జరిగింది. అధికారులు మాట్లాడుతూ.. చెరువులో ముత్తడి వద్ద మరమ్మత్తులు బలిష్టంగా చేయడం జరిగిందని, కానీ,కొందరు రైతులు తమ స్వార్థం కోసం, ట్రాక్టర్ సహాయంతో మేము గతంలో వేసిన రాళ్లను, ఇసుక బ్యాగులను తొలగించినట్లు, మాకు ఆనవాళ్లు కనబడుతున్నాయని, ఇక మీద ఎవరైనా రైతులు మళ్లీ గండి కొడితే, చట్టరీత్యా నేరానికి బాధ్యులవుతారని హెచ్చరించారు. రెండవసారి వెంటనే స్పందించిన నీటిపారుదల శాఖ అధికారులకు, తెలంగాణ పత్రికా రిపోర్టర్ కు రెడ్డిపల్లి చెరువు శివారు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరు యాత్ర

**-సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**-జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ లో భారీగా చేరికలు**

తెలంగాణ పత్రిక ఆగస్టు 26:జగిత్యాల జిల్లా ప్రతినిధి

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ఈ యాత్ర జగిత్యాల నుంచే ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చా రు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాలులో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభు త్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మ రించాయని ఆయన విమర్శించారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని




దుయ్యబట్టారు. ఆ సంఘాల పట్ల జర్నలిస్టులు పూర్తి విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. గత ప్రభుత్వం గానీ,ఈ ప్రభుత్వం గానీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టు కేసుల సాకుతో అన్యాయం చేశాయని అన్నారు. చాలా ఏళ్ళుగా చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘాల నుంచి చాలా మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరడం ద్వారా సంఘం మరింత బలపడిందని అన్నారు. ఫెడరేషన్ లో చేరిన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, నాయకులు కోటగిరి దశరథం, గుండెటి రాజు తదితరులను ఆయన యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జైపాల్,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు ఉత్తం మహేష్,దూడ జీవన్ రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆముదం లింగారెడ్డి, సహాయ కార్యదర్శి కాంతారావు, కోశాధికారి మేనేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు నగేష్, కొప్పుల శ్రీధర్, ముల్కల రాజేశం, భూమి వేణు మాధవ్, చింత రోజా, దూడ జీవన్, బి.లావణ్య, ఎండి ఆజం, దూడం శ్రీశైలం, ప్రవీణ్, మోహన్ రావు, వంగల రమేష్, గుగ్గిల సత్యనారాయణ, బాస మహేష్, శ్రావణ్, కాముని శ్రీనివాస్ పెండరీ శ్రావణ్ రాజశేఖర్ శ్రీనివాస్, భోగ సాగర్, మాణిక్యం గంగాధర్, దాదాపు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు. -జిల్లా అధ్యక్షుడిగా ఇమ్రాన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ ఇమ్రాన్(ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజును(సూర్య జిల్లా రిపోర్టర్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడుగా కోటగిరి దశరథం (మన తెలంగాణ మెట్పల్లి ఆర్సి ఇన్చార్జ్), సాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజు(సీనియర్ జర్నలిస్టు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

**-రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
**-సిరిసిల్ల కే కన్వెన్షన్ హల్ లో నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల**
**-హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్, ఎస్పీ**

రాజన్న సిరిసిల్ల ఆగష్టు 26(తెలంగాణ పత్రిక)

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు,నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత,జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని,33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు.నేతన్న చేయూత,నేతన్న పొదుపు,నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు.ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని,మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని,మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు.సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని,ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు.50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని,మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని,రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని,9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని,అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు.ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు.6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు.నేతన్న పొదుపు, నేతన్న బీమా,నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ... సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు,చేనేత జౌళి శాఖ జేడీ ఎస్పీ రావు,ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు,నేత కార్మికులు,ఆసాములు,ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన ....జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను



తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ ఎం సుభాష్ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం ఇంటింటా డ్రై డే పాటించాలి

**- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):**

ప్రతి శుక్రవారం ఇంటింటా డ్రై డే పాటించాలని పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామాన్ని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమా అగ్రవాల్ సందర్శించారు. గ్రామంలో ఇటీవల నమోదైన డెంగ్యూ కేసులు సంబంధించి బాధితులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అదనపు కలెక్టర్ గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బందికి పరిశుభ్రత, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, యాంటీ లార్వా చర్యలు తీసుకోవడం మరియు



ప్రజల్లో కూడా అవగాహన కల్పించడం పై కఠినమైన సూచనలు ఇచ్చారు.అలాగే ప్రతి శుక్రవారం ఇంటింటా డ్రై డే పాటించాల తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ ప్రజారంగంలో ఉంచుతున్నారా లేదా అని పరిశీలించారు. తరువాత జగదేవ్‌పూర్ గ్రామపంచాయతీలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినులతో



మమేకమై మాట్లాడి, వారికి అందుతున్న భోజనంపై మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అని తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ ఆరోగ్య, పంచాయతీ రాజ్ మరియు విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సూచించారు.

# బిజెపి పేరు వింటేనే భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఇందిరా కుటుంబమే అసలు ఓటుదొంగలు..**
**-హామీలను ఏమార్చడానికే ఓట్ చోరీ తతంగం..**
**-గృహ నిర్బందంపై భగ్గుమన్న బిజెపి నేతలు..**

**పెద్దపల్లి జిల్లా ఆర్సీ ఆగస్టు 26 ఆడిచర్ల రమేష్ తెలంగాణ పత్రిక**

ఇందిరా కుటుంబమే ఈదేశంలో అసలు ఓటు దొంగలని,వారి నియంతపాలనలోనే పోలింగు బూతుల ఆక్రమణ,రిగ్గింగు జరిగాయని భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రైతు సమస్యలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించడానికి వెళుతున్న బిజెపి నాయకులను మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పోలీసులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో గృహ నిర్భంధం చేశారు.ప్రభుత్వ నిభంధ చర్యలపై బిజెపి నేతలు భగ్గుమన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ మాజీ పార్లమెంటు కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్ మాట్లాడుతూ,బిజెపి పేరువింటేనే కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకుపుడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కేముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రోజుకో కొత్త నాటకాన్ని మొదలుపెడుతూ తెలంగాణా ప్రజలను కాంగ్రెస్



ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు.రైతులకు ఏకకాలంలో రూ.రెండులక్షల రుణమాఫీ,రైతు భరోసా ఎటుపోయాయని రాంసింగ్ ప్రశ్నించారు.రైతుల సంక్షేమమై ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలకోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తేల్చి చెప్పారు.ఓట్ చోరీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు దొంగ ఓట్లతోనే సాధ్యమైందా అని నిలదీశారు. పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ నాయకులు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఏమనుకుంటున్నారోనని చూసుకోకుండా నోటికివచ్చినట్లు మాట్లాడటం కాంగ్రెస్ నేతల అవివేకానికి నిదర్శనమని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రజాపోరాటాలు భాజాపాకు కొత్తకాదని,పోలీసుల నిర్బంధంతో తమను ఆపలేరని,భవిష్యత్తులో సైతం ప్రజలపక్షాన పోరాడడానికి కాషాయ సైనికులు సిద్దంగా ఉన్నారని రాంసింగ్ స్పష్టం చేశారు.ఆయనతోపాటు బిజెపి నాయకులు కడారి అశోక్ రావు,జంగ చక్రధరరెడ్డి,పల్లె సదానందం,పర్స సమ్మయ్య, ఎల్లంపల్లి శ్రీనివాసరావు,చిలివేరి ఓదెలు, మౌటం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్,తూడి రవీందర్,ఎం.డి పహీం,కొమిరిశెట్టి రమేష్, సోడాబాబు,సతీష్,రేవెల్లి సందీప్, బటేష్, తిరుపతి, లక్ష్మినారాయణ,పర్శ శంకర్, బంద కరుణాకర్,శ్రీకాంత్, వెంకటేష్,శ్రీకాంత్,పయ్యావుల శ్రీనివాస్,సదానందం,కొమ్ము తిరుపతి,జిట్టి రాజు, వెంకటకృష్ణ,హర్ష తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలి...

**-బోథ్ సిఐ వెంకటేశ్వర్లు**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 26 :-**

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని బోథ్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రోజున బోథ్ మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తేదీ 19 నాడు మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై శ్రీ సాయి కి పాఠశాల యజమాన్యం విద్యార్థులకు ప్లేట్లు లేవని ఎస్సై దృష్టికి సమస్య ను తీసుకొని రాగా మంగళవారం రోజు బోథ్ పోలీస్ స్టేషన్ తరఫున విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు అనంతరం సీఐ మాట్లాడుతూ పిల్లలు అందరూ కష్టపడి చదవాలి అని మరియు గురుకుల,నవోదయ సీటు సాధించాలి అని తెలిపారు అనంతరం ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో




సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఏ సమస్య ఉన్న తమకు తెలియజేయాలని సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అలాగే కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు అలాగే ఎటువంటి సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు అలాగే ఈ సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు అలాగే బాలికల ఉన్నత పాఠశాలలో ఐఐఐటీ లో సీటు



సాధించిన వారికి మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున 2000 బహుమతి అందజేస్తాం అని తెలిపాడు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మాసం అనిల్ కుమార్ ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం బైరి సతీష్ కుమార్, నవ్యశ్రీ మరియు బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగారం ,రఘుపతి సార్ కుషాల్ రెడ్డి మరియు పోలీసులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**-శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి**



**శివంపేట/తెలంగాణ పత్రిక 26**

శివంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ వాలా అత్తమ్మ ఆకుల సక్కుబాయి ఈరోజు ఉదయం మృతి చేదాం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న శివంపేట మండలం పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత గా 5000 వేల రూపాలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆకుల నరేందర్, ఆకుల శ్రీకాంత్, ఆకుల రాజు, ఎర్రబోయిన గోపాల్, రావెల్లి యాదగిరి, చెల్లి సత్తి, ఆకుల గణేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐకెపి "వివోఏ"ల సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా అధ్యక్షురాలు సుమలత..**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) :**

కల్వకుర్తి డివిజన్లో ఐకెపి వివో ఏ ల జిల్లా సమీక్ష సమావేశం యుటిఎఫ్ భవనం లో జరిగింది. ఈ సమావేశం లో ఐకేపీ సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు దేవయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐకెపి వివో ఎలా సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి రాకముందు వివోఏ లకుఅనేక హామీలు ఇచ్చి కనీస వేతనం 26000 వేల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యము ల్యాప్టాప్ నెట్ సౌకర్యాలు ఇస్తామని ఇప్పుడు ఆ మాట మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి సి ఐ టి యూ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా సిఐటియు అధ్యక్షులు ఆంజనేయులు వివోఏ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుర్గన్న,వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య హాజరై మాట్లాడుతూ ఐకేపీ వివోఏ లను ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వం పావు లాగా వాడుకుంటూ మా యొక్క శ్రమను దోచుకుంటూ పై అధికారులు మమ్ములను మోసం చేస్తున్నారని ఏట్టి చాకిరి శ్రీనిధి రికవరీ చేయడం అనేక యాప్లతో మోసం చేయడం లాగిన్లు అధికారులు అయితే వర్క్ చేసేది మా వివో ఏల ఇదెక్కడి న్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు వాపోయారు. తక్షణమే మా యొక్క సమస్యలు ప్రభుత్వాలు గుర్తించి మా యొక్క సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఐకెపి వివో ఏ ల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గన్న ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఐకెపి వివో ఏల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంజన్న జిల్లా ఆఫీస్ బేరర్స్ జంగమ్మ , దేవయ్య, రామస్వామి, కల్వకుర్తి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మల్లేష్ , అరుణఅక్క రాధా ,వంగూరు మండల గౌరవ అధ్యక్షులు లక్ష్మక్క, కోశాధికారి రాజేందర్ , దివ్య ,రూపిని, శ్రీలత, సల్మా, గంగ, షబానా, చారకొండ మండల్ చంద్రకళ ,రాధా, వెల్దండ మండల అలివేల ,వనిత, లక్ష్మి తలకొండపల్లి మండల వివోఏ లు నరసింహ ,కృష్ణారెడ్డి ,బాలకిష్టయ్య,కడ్తాల్ మండలం నుండి జంగయ్య లావణ్య, కృష్ణవేణి తిమ్మాజిపేట మండలం కళ్యాణ్ నాగర్ కర్నూల్ మండల్ నుంచి ధర్మయ్య తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా 108 మట్టి గణపతి ప్రతిమల పంపిణీ..

**-మోడల్ స్కూల్ హెచ్ఎం మోయిజ్ బేగ్..**




**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 26 ( తెలంగాణ పత్రిక).**

తెలంగాణ ఆదర్శ పాఠశాల ఘన్ముక్ల లో వినాయకచవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని, మంగళవారం పాఠశాలలో మట్టి గణపతి ప్రతిమలనువిద్యార్థులు,ఉపాధ్యాయుల కలిసి విగ్రహ తయారీలో పాల్గొని 108 విగ్రహాలు తయారు చేసి, మంగళవారం గ్రామాలలో హిందూ భక్తులకు, హిందూ బంధువులకు అందజేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా విగ్రహాల తయారు చేయడం జరిగిందని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి...**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో సిరిగిరి ప్రమీలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ జల్లెల శ్రీశైలం యాదవ్ 3,000 రూపాయలు రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజా ఎంపీటీసీ జోగు రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బర్ల చెన్నయ్య , మాజీ వార్డు సభ్యులు బండగల రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్ల తిరుపతి గౌడ్, నీలకంఠ అవసలి బుజ్జయ్య, గుర్రంపల్లి శ్రీశైలం, నరేష్, మహేష్, రాఘవాచారి, దాసరి అంజయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలెండర్ ప్రమాద బాధితులకు న్యాయం చేయూండ్రి సారు...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 26 :-




బోథ్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సాయి కి రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తేది 3.8.2025 ఆదివారం సాయంత్రం ప్రమాదం జరిగి పిప్పల్ధారి గ్రామానికి చెందిన తోడషం సోనేరావు గంగప్రసాద్ బాపూరావు లక్ష్మన్ చంద్రశేఖర్ మహేష్ లు శరీరం మొత్తం కాలిపోయి తీవ్రంగా గాయపడి సుమారు నేటికి 22 రోజులైన బాధితుల పరిస్థితి ఇంకాను ఆందోళనకరంగా ఉందని వారికి తగు న్యాయం జరిగేలా చూడాలని వారు బోథ్ ఎస్ ఐ కి దరఖాస్తు పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మండల సర్పంచ్ సంఘ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ రాజ్ గోండ్ సేవా సమితి డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావ్ తోడషం గోపాల్ కనక అమృత్ రావ్ రాము కృష్ణ మనోహర్ పాల్గొన్నారు.

# డ్రై డే కార్యక్రమం నిర్వహణ

ఎల్లారెడ్డి, ఆగస్టు26(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం వజ్జెపల్లి తండాలో పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి,ఆశా సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఇళ్ల వద్ద చెత్త నిలువలు ఉండరాదని,పనికిరాని వస్తువులు,పాడైపోయిన వస్తువులు ఉంచరాదని అన్నారు.వీటివల్ల దోమలు అధికమై విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని ప్రజలకు సూచించారు.

# వినాయకునికి గరిక ఎందుకు పెడతారు?

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ఆగస్టు 26(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వినాయకునికి గరిక దుర్వా పెట్టడం ఒక ముఖ్యమైన ఆచారం దీనికి ఆధ్యాత్మిక పౌరాణిక ఔషధ కారణాలు ఉన్నాయి 1.పౌరాణిక కారణం... గణపతి వ్రత కథల ప్రకారం ఒకసారి గణపతి మీద అసలా సురుడు అనే అసురుడు దాడి చేశాడు. అతని వేడి అగ్నిలా ఉండేది.ఆ వేడిని తగ్గించేందు కుఋషులుగరికనుసూచించా రు. గరిక గడ్డిని వినాయకుని తలపై ఉంచగానే ఆయనకు శాంతి కలుగుతుంది. అప్పటి నుండి గరిక వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైంది. 1.ఆధ్యాత్మిక కారణం.. గరిక గడ్డి మూడు రెమ్మలతోఉంటుం ది ఇది సత్యం, శాంతి జ్ఞానము లకుప్రాతికగాభావిస్తారు. దుర్వ గడ్డినిరాడంబరతకు,విశ్వాసనీ యత కు ప్రాతిక దీన్ని మనం సమర్పించడం ద్వారా వినయ ము స్వచ్ఛతను చూపుతాం. 2.ఔషధ కారణం. గరిక గడ్డికి శీతల గుణం ఉంది ఇది వేడిని తగ్గిస్తుంది.గణపతికి గరిక పెట్టడం వల్ల ఆయనకు శాంతి లభిస్తుంది. ఆ శాంతి మనకు ఆరోగ్యకరంగా మారుతుందనిదప్రతీతి. 3.ఆచార పరంగా.. గరిక లేకుం డా వినాయక పూజ సంపూర్ణం కాదు. అందుకే 21 కానీ 108 గరికలువినాయకునికిసమర్పిస్తారు. 4.వినాయకునికిగరికసమర్పించే విధానం... వినాయకునికి పుష్పాలు అక్షతలు సమర్పిం చిన తర్వాత గరిక అర్పించాలి ప్రతి రెమ్మన సమర్పిస్తూ "ఓం గణేశాయ నమః "లేదా" ఓం గం గణపతయే నమః" అని జపించాలి. గణపతి విగ్రహం లేదా బొమ్మ తలపై తొండంపై కర్ణములపై ఉంచాలి కొన్నిచోట్ల తొండం కుడివైపు ఉంటే కుడి చేవికిఎడమవైపుఉంటేఎడమచేవికి గరిక వేస్తారు. గరికను పూజకు ముందు రోజు లేదా పూజ రోజే ఉదయం గరిక గడ్డి తెచ్చుకోవాలి. గరికను శుభ్రం గా కడిగి నీడలో అరబెట్టాలి. 21 లేదా 108 లేదా 1008 రెమ్మలుగా గరిక సమర్పించా లి. సాధారణంగా 21 గరికల తో కూడాపూజపూర్తవుతుంది.

# మట్టి వినాయకులు పంపిణీ

**-ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునిత లక్ష్మారెడ్డి.**

శివంపేట/తెలంగాణ పత్రిక 26



శివంపేట మండలం, దొంతి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి మట్టి వినాయకుల ప్రతిమలను గ్రామ ప్రజలకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సుమారుగా 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి గ్రామస్తులకు అందించడానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం, పాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను ప్రతిమలను వాడం వల్ల చెరువులో నిమజ్జనం చేయడంతో చెరువులో ఉండే చాపలు, నీరు కలుషితమై, అనేక వ్యాధులకు దారి తీస్తాయని, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకుని పూజించే మొదటి పూజ్యుడైన వినాయకుని ఆశీస్సులు మన అందరి పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మట్టి వినాయకుల ప్రతిమలను పంచునటువంటి శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా గారిని శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక, దేవచింతన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీనివాస్ గుప్తా ముందుంటారని వారు అన్నారు. భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని శ్రీనివాస్ గుప్తాను అభినందించడం జరిగింది. అలాగే శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంతి గ్రామంలోని ప్రధాన రహదారిని బాగు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. రోడ్డు విషయంపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు బాగు చేయిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గౌరై వెంకటరెడ్డి, దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయక్, వంజరి రాహుల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీణవంకలో యూరియా కోసం రైతన్నల జన జాతర







**-24 గంటల కష్టానికి రెండు యూరియా బస్తాలు...**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 26( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం యూరియా బస్తాల లోడుతో గోదాముకు వెళుతున్న లారీని వీణవంక గ్రామ రైతులు అడ్డుకోగా, సంబంధిత అధికారులైన వ్యవసాధికారి,పాక్స్ సీఈఓ కి సమాచారం అందించగా, రైతుల పరిస్థితి గమనించి, వీణవంక పోలీసులు రంగ ప్రవేశం చేయగా, సంఘటన స్థలానికి ఎస్సై ఆవుల తిరుపతి చేరుకొని, సీఈవో ప్రకాష్ రెడ్డి తో కలిసి రైతులతో చర్చించి, రైతుల లిస్టు నమోదు చేయడం జరిగింది. అనంతరం లారీలోడును పోలీస్ స్టేషన్ కి తరలించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి వీణవంక సహకార సంఘ భవనంలో రైతులకు టోకెన్లు జారీ చేయడం జరిగింది. రైతులు ఒకేసారిగా రావడంతో కొంతసేపు గలటా జరగగా, పోలీసుల రంగప్రవేశంతో పరిస్థితులు సద్దుమణిగాయి.రైతుకు ఒక ఇంట్లో రెండు బస్తాలు మాత్రమే అని పరిమితి విధించి,టోకెళ్లను అందజేశారు. వీణవంక గ్రామ సమీప గ్రామాల రైతులకు టోకెలను జారీ చేయడం జరిగింది. ఉదయం నుండి ఎదురుచూస్తున్న అన్నదాతలకు సాయంత్రం మూడున్నర గంటలకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఒకేసారి కదిలి వచ్చిన రైతుల సమూహం జన జాతరను తలపించింది. కానీ, ఏం కష్టం లేకుండా కొందరి రైతులు అతి తెలివి ప్రదర్శించి దొంగ టోకెళ్లతో యూరియా బస్తాలు తీసుకెళ్లినట్లు, గ్రామ రైతులు గుసగుసలాడుతున్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలి

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్**

సదాశివపేట,ఆగస్టు 26, (తెలంగాణ పత్రిక )




మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని అలాగే ఈ సంవత్సరం జర్కిన్ తక్షణమే ఇవ్వాలని, సబ్బులు బట్టలు నూనెలు తవ్వాలలు పరికరాలను కార్మికులకు అందజేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమీషనర్ శివాజీ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివ పేట మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులు వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు, చాలీచాలని జీతాలతో జీవితం సాగిస్తున్న కార్మికులు సకాలంలో జీతాలు రావడం లేదు అన్నారు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి సరుకులు కొనుక్కోవలసిన పరిస్థితి వస్తుందన్నారు అదేవిధంగా వర్షాకాలంలో ప్రతి సంవత్సరం జర్కిన్ ఇచ్చి ఆనవాయితీ ఉంది. వానకాలంలో ఇంకా ఇప్పుడు జరిగింది ఇవ్వలేదు తక్షణమే జర్కిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సబ్బులు నూనెలు బట్టలు టవ్వాళాలు పరికరాలు పెండింగ్లో ఉన్నాయి. అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ ఆఫీస్ నుండి గుర్తింపు కార్డులు లేవు అన్నారు. మున్సిపల్ కార్మికులకు అందరికీ తక్షణమే గుర్తింపు కార్డు ఇచ్చి ప్రతి ఒక్క కార్మికునికి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య, శ్రీనివాస్, నర్సింలు సిహెచ్ మల్లేష్ ,రవికుమార్, యాదయ్య గణేష్ నగేష్ రుక్కమ్మ లక్ష్మి సంతోష దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# సాత్ నంబర్ గ్రామ ప్రజల సమస్యలు - అధికారుల దృష్టికి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 26 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడా మండలం సాత్ నంబర్ గ్రామ ప్రజలు పలు సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. బస్ స్టాండ్ ఏర్పాటు గ్రామానికి సమీపంలోని ఎన్ఎచ్ -44 హైవేలో రోజూ వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నప్పటికీ, బస్ స్టాండ్ లేక విద్యార్థులు, మహిళలు, వృద్ధులు కష్టాలు పడుతున్నారు. విద్యుత్ సమస్య: గ్రామంలో సింగిల్-ఫేజ్ లైన్ సరిపోకపోవడం, అదనపు ట్రాన్స్ఫార్మర్ లేకపోవడం వల్ల విద్యుత్ సరఫరా తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డ్రైనేజ్ సమస్య: వర్షాకాలంలో రోడ్లు చెత్త నీటితో నిండిపోతున్నాయి. ముఖ్యంగా ఎన్ఎచ్ఎఐ అధికారులు తమ పరిధిలో డ్రైనేజ్ శుభ్రపరిచే పనులు చేయకుండా, ప్రజలకే చేయమని ఒత్తిడి చేయడం తీవ్ర నిర్లక్ష్యంగా ఉంది. అంగన్వాడీ సమస్య: అంగన్వాడీ టీచర్ లేకపోవడంతో గ్రామంలో పౌష్టికాహారం సరఫరా ఆగిపోవడం, అలాగే ఆగస్టు 15న జెండా వందనం కూడా జరగకపోవడం ప్రజల్లో తీవ్ర నిరాశ కలిగించింది. ఈ సమస్యలను యువ నాయకుడు రాథోడ్ రమేష్ గారు ముఖ్య పాత్ర పోషిస్తూ, రాథోడ్ సందీప్ ఎన్హెచ్ఆర్సి, ఆదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్, ఈ సమస్యలన్నీ జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి కి తమ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాదవ్ విక్రమ్ మరియు రాథోడ్ సాయికుమార్ పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి జిల్లా కలెక్టర్

రాయికల్ ఆగష్టు 26(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ మరియు నాయకపు గూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనుల కొరకు ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన గ్రామాలు మరియు తండాలలో అవసరమైన పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి, అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, డిపిఓ మదన్ మోహన్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, తహసిల్దార్ నాగార్జున ఎంపీడీఓ చిరంజీవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బీహార్ టూ మాడ్గులపల్లి గంజాయి అక్రమ రవాణా

**- 11 మంది నిందితుల అరెస్ట్**
**- పరారీలో ఇద్దరు నిందితులు**
**- 1350 గ్రాముల గంజాయి,22 గంజాయి చాక్లెట్స్,08 మొబైల్ ఫోన్లు మూడు బైక్లు స్వాధీనం**
**-వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర రాజు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 26:

అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు నల్లగొండ జిల్లా పోలీస్. వివరాల ప్రకారం:బిహార్ రాష్ట్రం ఫుడ్ కి చౌక్, గోగురి టానా కు చెందిన రాజకుమార్ పటేల్ బిహార్ రాష్ట్రానికి నికి చెందిన సికిందర్,మిర్యాలగూడ సీతారాంపురం కు చెందిన సమీర్ ల వద్ద నుంచి గంజాయి,మాదక ద్రవ్యాలను కొనుగోలు చేసి మిర్యాలగూడ ,మాడ్గులపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన యువతను అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలోనే, వీరికి గంజాయి అలవాటు ఉన్న మాడ్గులపల్లి కి చెందిన కొందరు వ్యక్తులు పరిచయం కాగా, వారికి కూడ గంజాయి ని బిహార్ రాష్ట్రం నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మాడ్గులపల్లి మండలం పూసలపహాడ్ గ్రామానికి చెందిన కొండేటి యశ్వంత్ (చింటూ )ను పరిచయం చేసుకుని మాడ్గులపల్లి పరిసర గ్రామాల యువతకు గంజాయి ని అధిక ధరలకు అమ్ముతున్నారు. 2025 ఆగస్టు 25 తేదీన సదరు రాజకుమార్ పటేల్, కొండేటి యశ్వంత్



చింటూ లు గంజాయి ని కోడెల శివ, బొల్లెంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, వంశీ, దైద సందీప్, పందిరి చరణ్ తేజ, మిర్యాల వివేకానంద రెడ్డి బుర్రి నవీన్ లకు అమ్మడానికి కొండేటి యశ్వంత్ చింటూ బండి మీద పాత రైల్వే క్వార్టర్ మాడ్గులపల్లి వద్దకు గంజాయిని గంజాయి చాక్లెట్స్ ను తీసుకు వెళ్ళి అందిస్తున్నారు అనే నమ్మకమైన సమాచారం మేరకు వారిని మాడ్గులపల్లి పోలీస్ లు పట్టుబడి చేసి వారి వద్ద నుండి 1350 గ్రాముల గంజాయి , 22 గంజాయి చాక్లెట్స్ ను, మూడు మోటార్ సైకిళ్ళు 8 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకోవడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయనైనది.నేరస్తుల వివరాలు : 1) సికిందర్ బీహార్ రాష్ట్రం (పరారీలో) 2) షేక్ సమీర్ గ్రామం మిర్యాలగూడ (పరారీలో) 3) రాజ్ కుమార్ పటేల్(36)వైష్ణవి రైస్ మిల్ హమాలీ బీహార్ స్టేట్ 4) కొండేటి యశ్వంత్(21)పూసల పహాడ్ గ్రామం 5) కోడెల శివ తండ్రి(23) పూసలపాడు గ్రామం 6)బొల్లెంపల్లి విష్ణు(20) పూసలపాడ్ గ్రామం 7 )బుర్రి లోకేష్(20)దాచారం గ్రామం,8) దైద సందీప్ (24) పూసలపాడు గ్రామం 9) గుండెబోయిన వంశీ (25)పూసలపాడు గ్రామం,10) పందిరి చరణ్ తేజ(18)ఇందుగుల గ్రామం,11)మిర్యాల వివేకానందరెడ్డి(29)ఇందుగుల గ్రామం,12 ) బుర్రి నవీన్ (24)దాచారం గ్రామం13) శివం ఫార్మా డైరెక్టర్ ప్లాట్ నెంబర్ ఎఫ్- 21 నెహ్రూ బాగ్, మగర్వరా నిందితుల నుండి స్వాధీనం: 1) 1350 గ్రాముల గంజాయి.2) 22 గంజాయి చాక్లెట్స్ (సెవెన్ మినార్ వాటి) 3) 08 మొబైల్ ఫోన్లు. 4)మూడు మోటార్ సైకిల్ లు స్వాధీనం. డిఎస్పి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు జీవితాలను నాశనం చేసుకోవద్దు..తల్లిదండ్రులు పిల్లల యొక్క ప్రవర్తన పై అబ్జర్వ్ చేస్తూ ఉండాలని గంజాయి విక్రయిస్తున్నట్లు అనుమానాలు వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని అన్నారు. అరెస్ట్ అయిన నిందితులతో పాటు మరికొందరు ఉన్న ఎడల పూర్తిగా విచారించి త్వరలో మిగతా విషయాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ కేసును జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డిఎస్పి కే.రాజశేఖర రాజు పర్యవేక్షణలో, ఇట్టి కేసును చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, మాడ్గులపల్లి ఎస్సై క్రిష్ణయ్య, ఏఎస్ఐ నరసింహ రావు, ఏఎస్ఐ జాఫర్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ సైదులు, సైదిరెడ్డి,అనిల్,ఆంజనేయులు,యాదయ్య,నరేష్,సైదులు,శ్రీను నాయక్ ,డ్రైవరు సురేష్ లను మిర్యాలగూడ డిఎస్పి అభినందించారు.

---

# “ వినాయకుడి ఆకారంలో విద్యార్థులు...ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు

ఎల్లారెడ్డి, ఆగస్టు26(తెలంగాణ పత్రిక):

వినాయక చవితి వస్తుందంటే చాలు ఊరు వాడల్లో సందడి నెలకొంటుంది. గణనాథుడి విగ్రహాలు పెట్టి చిన్నాపెద్ద సంబరాల్లో మునిగిపోతుంటారు. ఇక చిన్న పిల్లల సందడైతే మరింత ముచ్చటేస్తుంది. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా వినాయక చవితి ముందే సందడి నెలకొంది. సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలోని శ్రీసాయి విజ్ఞాన్ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు వినాయక చవితి వేడుకలు ఆకట్టుకున్నాయి. వినాయకుడి ఆకృతిలో విద్యార్థులు చేసిన విన్యాసం అందరినీ ఆకర్షించింది. విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి




వినాయక చవితి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇదొకటన్నారు. పార్వతి,పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని,ప్రతి ఒక్కరూ మట్టితో వినాయక



విగ్రహాన్ని తయారుచేసి పండుగను జరుపుకోవాలని సూచించారు. పిల్లలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్,పాఠశాల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

---

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

**- తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన బీజేపీ నాయకులు**

నంగునూరు, ఆగస్టు 26(తెలంగాణ పత్రిక):

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు తహశీల్దారుకు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సూచన మేరకు నంగునూరు మండల బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, గంధం పరమేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి సతీష్, బీజేపీ నాయకులు రత్నాకర్ రెడ్డి, సతీష్ గౌడ్, నరేష్, రజనీకర్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, కిశోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పారిశుధ్య సమస్య విపరీతంగా ఉందని తెలిపారు. వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మండలంలోని రహదారుల మరమ్మత్తుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు మూత్రశాలలు లేక విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. పాఠశాల, కళాశాలల్లో చదివే విద్యార్థులకు బస్సులు అందుబాటులో లేక వారి చదువుకు ఆటంకం కలుగుతోందని వాపోయారు. వెంటనే గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అని అన్నారు. నంగునూరు మండలంలోని రైతులు బోర్ల కింద వ్యవసాయం కొనసాగిస్తున్నారని, ట్రాన్స్ఫర్మర్లు కాలిపోయినప్పుడు మరమ్మత్తుల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని తెలిపారు. సత్వరమే వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలా మంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, అర్హతలు కలిగిన వారిలో రుణమాఫీ కానీ రైతులు సగానికి పైగా ఉన్నారని తెలిపారు. రుణం ఉన్న ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు. యూరియా కొరత సమస్యను పరిష్కరించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

---

# మట్టి వినాయకులను పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి

**-రాష్ట్ర రోడ్లు ,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 26:

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సుమారు 4100 మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ వాతావరణ కాలుష్యం కాకుండా మట్టి వినాయకులను పూజించాలని తెలిపారు. దీనివల్ల వాతావరణ సమతుల్యంతో పాటు,వినాయకులను నిమజ్జనం చేసే చెరువులు కలుషితం కాకుండా ఉంటాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడడం వల్ల అన్ని రకాలుగా హానికరమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

---

## సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



మోతె ,ఆగస్టు 26తెలంగాణ పత్రిక

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 27 నుండి 31 వరకు మండల వ్యాప్తంగా జరిగే సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల మూలంగా చెరువులు అలుగు పోసి వరి పంట పొలాలు వేలాది ఎకరాలలో నీట మునిగాయని అన్నారు. ప్రభుత్వం అధికారులు వెంటనే నష్టపోయిన వరి పంటలను పరిశీలించి నష్టపోయిన వరి పంటకు ఎకరాకు 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాల మూలంగా గ్రామాలలో అనేక ఇల్లు నేలమట్టం అయ్యాయని వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అనేక గ్రామాలలో రోడ్లు, వంతెనలు, రహదారులు వర్షానికి కొట్టుకుపోయాయని ప్రభుత్వం తక్షణమే రోడ్లకు మరమ్మత్తులు చేసి ఆదుకోవాలని కోరారు యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతాంగానికి సరిపడా యూరియాను కేంద్రం రాష్ట్రానికి కేటాయించాలన్నారు. సెప్టెంబర్ 5న మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని రైతులు , వ్యవసాయ కూలీలు , కార్మికులు , మహిళలు , వృత్తిదారులు , యువతి , యువకులు , విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి , మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య , దోసపాటి శ్రీనివాస్ , సోమ గాని మల్లయ్య , బానోతు లచ్చిరాం , ఎర్రబోయిన మాల్సుర్ , బి. వెంకటేశ్వర్లు , కోడి లింగయ్య , చెరుకు శ్రీను , మేకల ఉపేందర్ , ఎడమ పద్మ , ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**-స్వామి వివేకానందా యూత్,ఈకో క్లబ్ వారి ఆధ్వర్యంలో**

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 26.



పోతంగల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద యూత్,ఇకో క్లబ్ వారి ఆధ్వర్యంలో పోతంగల్ ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మట్టి గణపతుల తయారీ చేయుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టి గణపతుల తయారీలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు 60 మంది గణపతిలను తయారు చేయుటలో పాల్గొన్నారు. గణపతులను తయారు చేయుటలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు స్వామి వివేకానంద యూత్, ఈకో క్లబ్ వారి తరఫున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఈకో క్లబ్, స్వామి వివేకానంద యూత్ వారు మాట్లాడుతూ.... వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో గ్రామాలలో మట్టి గణపతులను తయారుచేసి పర్యావరణాన్ని కాపాడాలని వారు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గ్రామాలలో మట్టి గణపతులను తయారు చేయుటకు అవగాహన కల్పిస్తూ మట్టి గణపతులనే వాడాలని విద్యార్థిని విద్యార్థులు ప్రచారం చేసి గ్రామాలలో విద్యార్థి విద్యార్థులు ఆదర్శంగా ఉండాలని సూచించారు.క్లబ్, స్వామి వివేకానంద యూత్ వారు బహుమతులు ప్రధానం చేసినందుకుగాను పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని అభినందిచి, వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ ప్రధాన ఉపాధ్యాయులు సాయిలు ఉపాధ్యాయులు నాగనాథ్ చందర్ వెంకటేశ్వర రెడ్డి రామారావు వివేకానంద యూత్ అధ్యక్షులు సుద్దాం భూమయ్య మాజీ అధ్యక్షులు సీతాలే మోహన్ సభ్యులు రాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ం

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):



మండలకేంద్రానికి చెందిన హమాలీ చిట్టబోయిన వీరయ్య మూడు రోజుల క్రితం మురుగు కాల్వలో పడి మరణించగా మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అంద చేశారు. అదేవిధంగా ఇంకా మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆమె ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా విజయ డైరీ చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, తోటకూరి పాండుకృష్ణ, బోనగిరి యాకస్వామి, ఓడపల్లి రవి, రామచంద్రూ నాయక్ , మండల, గ్రామ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## అశోక్ సాధులను సన్మానించిన

**-ఎంపీ రఘునందన్ రావు.**



శివంపేట/తెలంగాణ పత్రిక 26

ఈరోజు భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు గ అశోక్ సాదుల ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నాకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ని పూజించండి.. ప్రకృతిని కాపాడండి..

**-మండల విద్యాధికారిణి శోభారాణి..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు26( తెలంగాణ పత్రిక)



భాద్రపద శుద్ధ చవితి పర్వదినాన హిందువులు భక్తి భావంతో గొప్పగా ప్రతిష్టింపజేసే గణనాధుని మట్టితో తయారు చేసుకుని ఆరాధించాలని, ప్రకృతిని కాపాడాలని మండల విద్యాధికారిణి శోభారాణి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో మట్టి ప్రతిమలు మర్చిపోయి, విగ్రహం ఎత్తుగా ఉండాలని ఆపోహాతో, పోటా పోటీగా పోటీలు పడుతూ, పాస్టర్ ఆఫ్ ప్యారిస్ తయారుచేసిన రసాయన వ్యర్థ పదార్థాలు కలిగిన వినాయకుడి విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయగా , చెరువులో నీరు కలుషితమై, చెరువులలో నివాసముండే జలచారాలు మృత్యువాత పడుతున్నాయని, రసాయన విగ్రహాల వాడకం వల్ల మానవునిలో క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాలబడే ఆస్కారం ఉందని, కావున మనమందరం మట్టి గణపతి ప్రతిమలను ఆరాధించాలని, ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు. విద్యార్థులకు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.

## జన్నారం ఆర్టీసీ బస్టాండ్లో కంట్రోలర్ను నియమించాలి

**-బస్టాండ్లో సమస్యలు తిష్ట**
**-పనిచేయని మరుగుదొడ్లు**
**-బహిరంగ మలవిసర్జన**
**-పందుల స్వైరవిహారం**
**-పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**



మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" ఆగస్టు 26:

జన్నారం బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యార్థం అధికారులు కంట్రోలర్ను నియమించాలని సీపీఎం మండల కార్యదర్శి అశోక్ కోరారు. బస్టాండ్లో గతంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగిని కంట్రోలర్ గా నియమించి, ఆ తర్వాత తీసివేశారన్నారు. ప్రయాణికులకు బస్సుల సమయాలు తెలియడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం నాయకులు మాట్లాడుతూ.... నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులతో కిటకిటలాడే ఆర్టీసీ బస్టాండ్లో సమస్యలు తిష్ట వేశాయి. ఏళ్ల తరబడి బస్టాండ్ ప్రాంగణం ఏళ్ల తరబడి బస్టాండ్ ప్రాంగణం, ఆవరణలో సమస్యలతో ప్రయాణికులు సతమతమవుతున్నా ఆర్టీసీ అధికారులకు పట్టింపు లేదు జన్నారం రహదారిపై ఉన్న ఈ బస్టాండ్లోకి మంచిర్యాల్ ఆదిలాబాద్ జగిత్యాల్ ఉట్నూర్ నిర్మల్ హైదరాబాద్ గుంటూరు కడెం ఖానాపూర్ తదితర మండలాలతో పాటు వివిధ జిల్లాలు, రాష్ట్ర రాజధానికి నిత్యం ఆర్టీసీ బస్సులు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డుపై నిరీక్షించడం బాధాకరం. పలుసార్లు బస్టాండ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సులబ్ కాంప్లెక్స్ లేకపోవడం వలన బహిరంగ మలవిసర్జనతో దుర్గంధం వెదజల్లుతోంది. మూత్రశాలలు పనిచేయకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే పెద్ద బస్టాండ్గా మిగిలిపోయింది. సమస్యలను పరిష్కరించి కంట్రోలర్ను నియమిస్తే నిరక్షరాస్యులకు బస్సు ఎటు వెళ్తుందో తెలుస్తుంది. బస్టాండ్ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి. ప్రయాణికులు కూర్చోవడానికి ప్రత్యేక వసతులు కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కుకటి కారి బుచ్చన్న, గుడ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్నో అర్థాలు,. పరమార్థాల పండుగే వినాయక చవితి

**-కవి,లెక్చరర్ ఉమాశేషారావు**

కామారెడ్డి , ఆగస్టు 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వినాయక పండుగ విశిష్టత. గణపతి కేవలం గణాలకు మాత్రమే అధిపతి కాదు, ఘన మైన దేవుడు ఈసృష్టి యావ త్తు గణాలతోకూడినమహాగణ మే ఈ గణాలన్నింటిలో అంతర్యామిగా ఉంటూ సృష్టిని శాసించే మహా శక్తివం తుడు. అందుకే గణపతికి ఘనంగా పూజలు చేస్తారు. ఆయనఘనులకేఘనుడు.గణపతితనపుట్టుకవిచిత్రం ,అంటే ఆయన ఆకృతి మరీ విచిత్రం అయితే ఏ పూజ చేసినాఏ కార్యక్రమం నిర్వహిం చిన గణపతికి అగ్రపూజ చేయ డం, తల్లిదండ్రులకు మించిన దైవంలేదని నారాయణ మంత్రానికి మించిన మంత్రం లేదని విఘ్నాది పత్యాన్ని పొందిన సూక్ష్మ గ్రహి.తండ్రి లాగే ఇయనకు ఆకారం కల్పించడం, పూజించడం, ప్రసన్నం చేసుకోవడం సుల భమే. దోసెడు మట్టి చిటికెడు పసుపు ఉంటే చాలు ఆకారం తయారు చేయవచ్చు గుప్పె డు గరిక , కనువంత బెల్లం ముక్క ఉంటే చాలు ఘనంగా పూజ చేసుకొని నైవేద్యం సమర్పించుకోవచ్చు. సర్వ విఘ్నాలను తొలగించి కోరిన వాటిని ప్రసాదించే ఆ గణపతి ఉదార స్వభావం కలవాడు ఇంతటి మహిమాన్వి మైన గణపతి యొక్క విశేషా లను తెలుసుకుందాం గణపతి అంటే జ్ఞానం , మోక్షం యొక్క ప్రదాత మనిషిని సన్మార్గంలో నడిపేది జ్ఞానమైతే జన్మరాహి త్యం కల్పించేది మోక్షం. గణప తి ఆవిర్భావం రూపురేఖలు విలాసాల గురించి పురాణ ఇతిహాసాలు అనేక అనేక విధాలుగా వివరించిన ప్పటికీ, అనేక శాస్త్రాలు పరబ్రహ్మ స్వరూపంగాను, భవిష్యత్ బ్రహ్మగాను పేర్కొన్నాయి. సామాన్యులకు మాత్రం విఘ్న సంహకుడు. గణం అంటే సమూహం అని అర్థం సృష్టి యావత్తు గణాల మయం అనేక మహాగణాలతో కూడినది విశ్వం మనుష్య గణం, వృక్ష గణం,గ్రహగణం ఇందులో దర్మా లను బట్టి మరెన్నో గణాలు ఈ గణా లన్నింటిలో అతర్యామిగా ఉంటూ సృష్టిని శాసించే పర మేశ్వరుడు గణపతి. సమస్త యోగాలకు గణపతిమూలాధా రం. సమస్త విశ్వానికి ఆధారం గణపతి బ్రహ్మ సూచనను అనుసరించి వేదవ్యాసుని శబ్దానికి గణపతి రూపు ని చ్చాడు. డఅంటే మహాభారత రచనను వేదవ్యాసుడు చెపుతుండగా తనదంతంతో రాసినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఇంద్రుడు, భగీరథుడు, శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు,దమయంతి సంబుడు,ధర్మరాజు గణపతి ని ఆరాధించినట్లు తెలుస్తుంది. ఆది పూజ ఎందుకు ఏ పూజ చేసిన తోలుత గణపతిని ప్రార్థించిన తర్వాతే ఇతరుల ను ప్రార్థించాలి లేకపోతే పూజ నిష్ప్రయోజనం అవుతుంది, గణపతిని పూజించి నట్లయితే సిద్ధి ,బుద్ధి తోపాటు" క్షేమం లాభం "సిద్ధిస్తాయని స్వయం గా పార్వతీ పరమేశ్వరులే గణపతికి వరమిచ్చినట్లు పురాణ ఇతిహాసాలు బోధిస్తు న్నా యి.వినాయకుడు వివా హే తుడేనా వినాయకుడు హస్తి ముఖుడు. హస్తం అంటే తుం డం హస్తం కలిగింది. ఏనుగు రూపాన్ని చూసి మనం గమ నించాల్సింది ఈయన ఏనుగు ముఖం వాడు అనే విశేషణం కాదు, ఈయన జన్మ నక్షత్రం హస్త ఇది కాన్యరాశికి చెందింది.కాబట్టిఈయనఅవివాహితుడుఅయ్యాడు.అ యితే ఈ లో కంలో వివాహం కానిదే కొన్ని కార్యాలకు అర్హత సిద్ధించదు కాబట్టి వినాయకు నికి "సిద్ధి బుద్ధి" క్షేమం లాభా న్ని సంతా నంగా పేర్కొంటారు. పూజ వల్ల ప్రయోజనం ఏమిటి? వినాయ కుడిని పత్రి తో పూజిం చ డం లో కొన్ని రహస్యాలు ఉన్నా యి.పత్రి పూజ వల్ల ప్రయో జనం ఏమిటి?దీనిలో కొన్ని రహస్యా లు ఇమిడి ఉన్నాయి విఘ్నేశ్వరపూజకుమాచాపత్రి,ములక,మారేడు,ఉమ్మెంత ,గరిక,ఉత్తరేణి,తులసి,విష్ణుక్రాంత,దానిమ్మ ,రేగు,దేవదారు, గన్నే రు,మరువం,వావిలి,జాజి,జమ్మి,రవి,మద్ది,జిల్లేడు ఈ 21 రకాల ఆకులు ఔషద గుణాలు కల్గినవి.ఈ ఔషధ మొక్కలను త్రాకడం,వాటిని త్రుంచి సేక రించడం వల్ల వాటిలోని ఔషధ విలువలను మనం పొంద గలం.తులసి,మారేడు,ఉత్తరేణి ఆకులను స్పృ శించడం వల్ల చర్మ వ్యాధులు దూరం అవుతాయి.మెదడుఉత్తేజితం అవుతుంది.విశేష నాయకుడు ఆకారాన్ని,ఉకారన్నీ,మకారాన్ని కలిపి ఓంకారం అనే శబ్దం రూపొందించారుదేవతలు.మొదట కనిపించిన విఘ్ననివారక దైవానికి ఈ వేదాల ద్వారా ఏర్పాటు చేసిన ఓంకారాన్ని ఏర్పాటు చేసిన ప్రకారం ఓం అంటే గణేషుణ్ణి ప్రార్తించడం అన్నమాట అందుకే అష్టోత్తర శతనమవాలి పాటించే ముం దు ప్రతి నామనికి ముందు ఓంకారం చేర్చినారు. ఓంకారం లేకుండా ఉచ్చారణ చేస్తే మంత్ర అక్షర తత్వమే ఉంటుం ది కానీ మంత్ర తత్వం ఉండ దు.ఓం అనే శబ్దాన్ని ఉచ్చరిస్తే గణపతి ని ప్రార్థించినట్లు,ఓం అని మన పూజ మందిరంలో రాస్తే వినాయక చిత్రాన్ని మన కు వచ్చిన నైపుణ్యం తో గీసిన ట్టు అవుతుందన్నమాటఎలుక వాహనం ఏంచెప్తుంది.వినాయ కుడి వాహనం మూషికం "ముషస్తయే" అనే ధాతువు మీద మూషకము లేదా మూషికము అనే మాట ఏర్పడింది దీనికి ఎలుక అని అర్థం.ఎలుకను పరిశీలిస్తే చలిస్తూనే ఉంటుంది.ఏ క్షణం కూడా కదలిక లేకుండా ఉండేది ఎలుక,నిచ్చలంగా కూర్చున్నప్పుడుకూడా,మూతినో తలనో,కల్లనో కదిలిస్తూనే ఉండే లక్షణం దానిది.ఇక రెండ వది ఎక్కడి నుండో దొంగ లిచ్చి న బొరియలో దాచిపెట్టుకునే లక్షణం దానిది.ఈ ఎలుక మీద వినాయకుడు ఉంటే ఎవరు అయిన సరే దొంగబుద్ధితో దాచకు,అనుభవించకుండా కుంచితతత్వం తో నిల్వ ఉంచుకునే తత్వాన్ని నియంత్రించుకుంటే విఘ్ననలు నీ దారి చెరువు.విజయం నీ చెంత నుంచి దారి మల్లదు అనే సంకేతార్థం.పత్రి అంటే వినాయకుడికి ఎందుకు అంత ప్రీతి.వినాయకుడి జన్మరాశి అయిన కాన్యరాశికి అధిపతి బుధ గ్రహం.ఇయన ఆకు పచ్చగా ఉంటాడు. అందుకే వినాయకుడికి పత్రి తో పూజ ఇష్టం.ఆయన అది నుంచి ప్రకృతి ప్రియుడు గడ్డి జాతి మొక్కల ద్వారానే ఆయ నకు అసలసూరిడి బాధ నుం చి ఉపశమనంకల్గింది.అందుకే గరికె అంటే ఇష్టం.పాలవెల్లి ఎందుకు?జ్యోతిస్సు అంటే గ్రహాలు,నక్షత్రాలు అన్ని ఆకా శం లోనే ఉంటాయి.ఈ జ్యోతి స్సు ఆధారంగా ఏర్పడిందే జ్యోతిష్య శాస్త్రం. కాబట్టి ఈ రహస్యాన్ని విశిధీకరిం చేందు కు వినాయక చవితి నాడు వినాయకుని పై భాగంలో చత్రసాకారంలో ఒక జల్లెడ లాంటి ఆకారాన్ని వెదురు బద్దలతో ఏర్పాటుచేసి, వెలగ బత్తాయి పండు,కూరగాయలు వంటి వాటిని వేలాడదీస్తారు. మెదడుఉత్తేజితంఅవుతుంది.విశేష నాయకుడు ఆకారాన్ని ఉకారన్నీ,మకారాన్ని కలిపి ఓంకారం అనే శబ్దంరూపొందిం చారుదేవతలు.మొదటకనిపిం చిన విఘ్ననివారక దైవానికి ఈ వేదాల ద్వారా ఏర్పాటు చేసిన ఓంకారాన్ని ఏర్పాటు చేసిన ప్రకారం ఓం అంటే గణేషుణ్ణి ప్రార్తించడం అన్నమాట.అందు కేఅష్టోత్తరశతనమవాలిపాటిం చే ముందు ప్రతి నామనికి ముందు ఓంకారం చేర్చినారు. ఓంకారం లేకుండా ఉచ్చారణ చేస్తే మంత్ర అక్షర తత్వమే ఉంటుంది కానీ మంత్ర తత్వం ఉండదు.ఓం అనే శబ్దాన్ని ఉచ్చరిస్తే గణపతి ని ప్రార్థించి నట్లు,ఓం అని మన పూజ మందిరంలో రాస్తే వినాయక చిత్రాన్ని మనకు వచ్చిన నైపు ణ్యంతోగీసినట్టుఅవుతుందన్న మాట ఎలుక వాహనం ఏం చెప్తుంది. వినాయకుడి వాహ నం మూషికం "ముషస్తయే" అనే ధాతువు మీద మూషక ము లేదా మూషికము అనే మాట ఏర్పడింది. దీనికి ఎలుక అని అర్థం.ఎలుకను పరిశీలిస్తే చలిస్తూనే ఉంటుంది.ఏ క్షణం కూడా కదలిక లేకుండా ఉండే ది.ఎలుక,నిచ్చలంగాకూర్చున్న ప్పుడు కూడా,మూతినో, తల నో,కల్లనో కదిలిస్తూనే ఉండే లక్షణం దానిది.ఇక రెండవది ఎక్కడి నుండో దొంగలిచ్చిన బొరియ లో దాచిపెట్టుకునే లక్షణం దానిది.ఈ ఎలుక మీద వినాయకుడు ఉంటే ఎవరు అయిన సరే దొంగబుద్ధితో దాచకు,అనుభవించకుండా కుంచితతత్వం తోనిల్వఉంచు కునే తత్వాన్ని నియంత్రించు కుంటే విఘ్నాలు నీ దారి చెరు వు.విజయం నీ చెంత నుంచి దారిమల్లదు.అనేసంకేతార్థం.పత్రి అంటే వినాయకుడికి ఎందుకుఅంతప్రీతి.వినాయకుడి జన్మరాశిఅయినకాన్యరాశికి



అధిపతిబుధగ్రహం.ఇయనఆకుపచ్చగా ఉంటాడు. అందుకే వినాయకుడికి పత్రి తో పూజ ఇష్టం.ఆయన అది నుంచి ప్రకృతి ప్రియుడు గడ్డి జాతి మొక్కల ద్వారానే ఆయనకు అసలసూరిడి బాధ నుంచి ఉపశమనం కల్గింది.అందుకే గరికె అంటే ఇష్టం.పాలవెల్లి ఎందుకు?జ్యోతిస్సు అంటే గ్రహాలు,నక్షత్రాలు అన్ని ఆకాశం లోనే ఉంటాయి.ఈ జ్యోతిస్సు ఆధారంగా ఏర్ప డిందే జ్యోతిష్య శాస్త్రం. కాబ ట్టి ఈ రహస్యాన్ని విశి ధీక రించేందుకు వినాయక చవితి నాడు వినాయకుని పై భాగం లో చత్రసాకారంలో ఒక జల్లెడ లాంటి ఆకారాన్ని వెదురు బద్ద లతో ఏర్పాటుచేసి వెలగ,బత్తా యి పండు కూరగాయలు వంటివాటినివేలాడదీస్తారుబంకమట్టే ఎందుకు గణేశ పూజకు ఓండ్రు మట్టితో చేసిన వినాయ కుడి ప్రతిమ ను ఉపయోగించడం ఎందుకంటే వాగు లు కాలువలు నదులు మొదలైన జలాశయాలన్నీ పూడికతో నిండి ఉంటాయి బంకమట్టి కోసం ఆయా జలాశయాల్లో దిగి తమ కావలసినంత మట్టిని తీయడం వల్ల పూడిక తీసినట్లు అవుతుంది నీళ్లు తేటపడతాయి మట్టిని తాకడం వల్ల దాంతో బొమ్మలు చేయడం వల్ల మట్టిలోని మంచి గుణాలు ఒంటికి పడతాయి ఓండ్రు మట్టిలో నానడం ఒంటికి మంచిదని ప్రకృతి వైద్యులు ఎలా చెప్పారు పూజ అనంతరం ఆయా మట్టి విగ్రహాలను నీటిలో కలపడం వల్ల ఆయా పత్రాల్లోని ఔషధ గుణాలు సంతరించుకుంటుంది నిమజ్జనం ఎందుకు భూమి నీటిలో నుంచి పుట్టింది ఆ భూమి తోనే అంటే బంకమట్టితో విగ్రహం చేసి దానికి ప్రాణ ప్రతిష్ట ద్వారా వాహనాది షోడోపచార పూజలు చేసిన అనంతరం ఉద్వాసన చెప్పి ఆ నీటిలోనే నిమజ్జనం చేయడం సాంప్రదాయం అలా ఎందుకంటే భూమి నుంచి పుట్టింది ఎంత గొప్పగా పెరిగిన తిరిగి భూమిలోకలిసిపోతుంది అన్న సత్యాన్ని చాటేందుకే. దేనిమీదవ్యామోహంపెంచుకోకూడదన్న నీతిని చెప్పేందుకే వినాయ కుని పూజ చేస్తే నిజం గా విఘ్నా లు తొలుగుతాయా విశేషంగా పనిని ప్రారంభించిన వ్యక్తి శారీరక మానసిక ధైర్యా న్ని నాశనం చేసేది విశేషణ కార్య సామ ర్థ్యం హంతితి విఘ్న:అని, విఘ్న పదానికి అర్థం మన పూర్వ జన్మలో చేసుకు న్న పాపాల కారణంగారావలసి న విఘ్నా ఏమేమి ఉన్నాయో వాట న్నింటి తొలగించగల శక్తి ఏ భగవంతుడికి లేదు అలాగే తొలగింప చేయగలిగిన వాళ్ళు అయితే ప్రతి వాళ్లు నిత్యం పూజ పునస్కరాల్లో మునిగి అసలు విఘ్నాలే రాకుండా చేసుకునే వాళ్ళు ఇప్పుడు తమలో కూడా చేసిన పాపా లకు శిక్ష అనేది లేకుండా పోయేది కూడా ఇది లోక రక్షణ వ్యవస్థకు విరుద్ధం మరి వినాయకుడు ఏం చేస్తాడంటే ఆయన ప్రార్థించిన పక్షంలో సర్వ విఘ్నోప శాంతయే రావా ల్సిన విఘ్నానంతో మనకేమ న్నాయో ఆ విఘ్నాలు మనకి సంప్రాప్తి ఇచ్చిన వేళా మాన సిక ఉపశాంతి ఇచ్చి జీవితం మీద విరక్తి కలగకుండా కొంత ధైర్యంతో ముందుకు అడుగు వేసేలా చేస్తాడన్నమాట అంటే విఘ్నానం అనేది కాలానికి సం బంధించిన కాబట్టి ప్రతి వ్యక్తికి ఒక్కొక్క కాలంలో జీవిత దశ లో వచ్చేది కాబట్టి ప్రతి వ్యక్తికి ఒక్కొక్క కాలంలో జీవిత దశ లో వచ్చేది కాబట్టి ఆ కాలాన్ని తన ఆధీనంలో ఉంచుకున్న వినాయకుని ప్రార్థించి విఘ్నానం నుండి దూరం కావాల్సింది గా ను ఒకవేళ విఘ్నమే తప్పని సరి వస్తే తట్టుకో గలిగిన మాని మానసిక స్థైర్యాన్ని ఇవ్వమని ప్రార్థించడంద్వారాకొంతమానసిక ధైర్యం ఇవ్వ వలసింది గా ఈ పండుగమనకుబోధిస్తుంది.

# ప్లాస్టర్ అఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి హాని...

**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఇండ్లలో గణపతిని పూజించే వారంతా మన పురాతన,సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని, రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు,పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మట్టి విగ్రహాలను పూజిద్దాం.. కాలుష్యాన్ని నివారిద్దాం...జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**-పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్26తెలంగాణ పత్రిక :**

మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.మంగళవారం షేక్ పేట్ లోని వివేకానంద కాలనీలో షేక్ పేట్ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో వినాయక చతుర్థతి సందర్భంగా ఫ్రీ ఈకో ఫ్రెండ్లీ గణేష్ ఐడియల్స్ (మట్టి విగ్రహాలు ) పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కాలుష్య ప్రభావాలు,సరస్సులు కాపాడుకోవడం,మన భవిష్యత్తును కాపాడుకోవడం అలాగే పర్యావరణ పరిరక్షణపై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టి మార్పు తీసుకువచ్చే లక్ష్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని మట్టితో చేయబడిన ప్రతిమాలను వినియోగించాలని అన్నారు.అదేవిధంగా జిహెచ్ఎంసి ద్వారా ఒక లక్ష, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా లక్ష అలాగే హెచ్ఎండిఏ ద్వారా లక్ష విగ్రహాలను అందించనున్నట్లు



వివరించారు.అదేవిధంగా జిల్లాలోని 40 కు పైగా బీసీ సొసైటీలలో గల కుమ్మరిలు, శాలివాహనుల ఆధ్వర్యంలో జిల్లాలోని రైతు మార్కెట్లలో మట్టి విగ్రహాలను విక్రయం చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తదుపరి కాలనీలోని రహదారిని, చెరువును ఆమె పరిశీలించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.అభివృద్ధి ఫోరం అధ్యక్షులు పూస చరణ్ కుమార్ మాట్లాడుతూ ఏర్పాటుచేసిన ఫోరం ద్వారా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను




నిర్వహిస్తున్నామని కలెక్టర్ కి వివరించగా ఈ సందర్భంగా ఆమె అభినందించారు.తదుపరి విద్యార్థులకు, ప్రాంత వాసులకు వినాయక విగ్రహాలను అందచేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య,బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.ఆశన్న,కాలుష్య నియంత్రణ బోర్డుఈఈ సురేష్, నిర్వాహకులు,ప్రాంతవాసులు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కాగితాల మీద కోట్లల్లో... ఖర్చేమో నామమాత్రం

**- నిధుల ఖర్చు జాడా ఏది...**

**- ఎస్సీ, ఎస్టీ లకు అన్యాయం చేస్తే ఊపేక్షించం..**

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**దుబ్బాక, ఆగస్టు27 (తెలంగాణ పత్రిక):**

ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధులు కాగితాల మీద కోట్ల లో చూపెడుతు ఖర్చు నామ మాత్రంగా చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు. నిధులు ఖర్చు చేయకపోతే తరతరాలుగా వెనుకబాటుకు గురైన గిరిజనులకు సంక్షేమం, అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు హైదరాబాదు డిఎస్ ఎస్ భవన్ లో గిరిజన అభివృద్ధి నిధి పై సమీక్ష నిర్వహించారు. నొడల్ ఏజెన్సీ సమావేశాలు జరుగుతున్నాయని అరా తీశారు. మార్చిలో జరిగినదని అధికారులు సమాధానం ఇవ్వగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను ఎందుకు పిలవడం లేదన్నారు. 2024-25 ఆర్థిక



సంవత్సరంలో 15232 వేల కోట్లను కేటాయించగా కేవలం 10400 వేల కోట్లను ఖర్చు చేశారన్నారు. గిరిజిన శాఖ నిధులు మొత్తం ఖర్చు చేస్తుందని అడిషనల్ డైరక్టరు సమాధానం ఇవ్వగా గిరిజన శాఖకు కేటాయించిన 3025 వేల కోట్లను కేటాయించగా కేవలం 1728 కోట్లను ఖర్చు చేశారని చైర్మన్ ఎదురు ప్రశ్నించగా అధికారుల నుండి సమాధానం రాక మౌనంగా ఉన్నారు. ఉద్యోగుల నియమాకలు, బదిలీలు, ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయం చేస్తే ఉపెక్షించేది లేదన్నారు. ఇంజనిరింగ్ శాఖ, గురుకులాలు, హస్టళ్ళు, అటవి హక్కుల చట్టం, ట్రైకార్, జిసిసి తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలకు నిధులు ఇవ్వకుండా బలహీనంగా మార్చారని ప్రభుత్వ విధానాల మార్పుకు ప్రయత్నం చెస్తున్నామన్నారు. గిరిజన శాఖ, ఇంజనీరింగ్ శాఖలో ప్రమోషన్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కమిషన్ నివేదించాలని కోరగా వివరాలు అందజేస్తే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని కమిషన్ చైర్మన్ హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు నీలా దేవి, రాము బాబు నాయక్, కొంకటి లక్ష్మినారాయణ, రేణికుంట ప్రవీణ్, జిల్లా శంకర్, గిరిజిన సంక్షేమ శాఖ ఇన్చార్జి, ముఖ్య కార్యదర్శి అలగు వర్షిణి, కమిషనర్ సితాలక్ష్మి , సామాజిక కార్యకర్త పి.శంకర్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నాతాధికారులు, తదితరుల పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**-రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి.**

**-పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి.**

**-ఎప్పటికప్పుడు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు.**

**వరంగల్ జిల్లా ఆగస్టు 26 తెలంగాణ పత్రిక**

ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖి చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులు అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ ఆర్ సి ద్వారానే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షనే ధేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఓ పి లో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటుచేసిన 20 ఫిర్యాదుల పెట్టె లలో పేషేంట్లు వేసిన ఫిర్యాదులను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటి గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధిత పై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఆసుపత్రిలోని వర్క్ షాప్ ప్రాంతంలో ప్రైవేట్ దుకాణాల వెండింగ్ జోన్ ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.క్యాజువాలిటీకు అత్యవసరంగా పేషెంట్లకు తీసుకురావడానికి, తిరిగి వెళ్ళుటకు ఒకే దారి ఉన్నందున ప్రత్యామ్నాయంగా క్యాజువాలిటీ ముందు భాగంలో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.వర్షాల వల్ల క్యాజువాలిటీకు వచ్చే రహదారిపై గుంతలను పరిశీలించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపరిడెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## విస్టం విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**కొడిమ్యాల, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):**



వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల పూజకు ప్రోత్సాహం కల్పించేందుకు కొడిమ్యాల మండల కేంద్రంలోని విస్టం విద్యా భారతి విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి.విద్యార్థులు వినాయకుని వేషధారణలో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించగా,ఈ ర్యాలీ గ్రామస్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాల పూజ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ర్యాలీ అనంతరం, విద్యార్థులు 200 మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల ను సందర్శించి న అధికారులు




**జైపూర్ ఆగష్టు 26 తెలంగాణ పత్రిక:**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల ప్రకారం జైపూర్ కేంద్రంలోని గురుకుల పాఠశాలను మరియు కేజీబీవీ ని సందర్శించి న ఎంపీవో మరియు ఎంపిడిఓ లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు భోజనశాల ను, నీటి ట్యాపు లను తనిఖీ చేసి పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఆహారం వండే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ జి.సత్యనారాయణ , ఎంపీవో శ్రీపతి బాపు రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు, కేజీబీవీ ఎస్ ఓ ఫణిబాల, పంచాయతి కార్యదర్శి బి. ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడి ముద్దు ప్లాస్టర్ కలర్ వినాయకులు వద్దు

**సంగారెడ్డి ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**




సంగారెడ్డి జిల్లాలో డీఎస్పీ సత్యరాజ్ సార్ గారికి మట్టి విగ్రహం అందజేయడం జరిగినది. ఎంబీసీ ఉప కులాల జిల్లా అధ్యక్షులు రామ్ జోష్ హనుమంతు, మరియు హెల్పింగ్ హ్యాండ్ ఉపాధ్యక్షులు అఖిల్ గారు మట్టి విగ్రహాలను పోలీస్ శాఖ వారికి అందరికీ అందించడం జరిగిన. ప్రజల్లో చైతన్యం రావడానికి మట్టి విగ్రహాలను ఉచితంగా పంచుతున్నామని హనుమంతు తెలిపారు. ప్రతి ఒక్కరిలో చైతన్యం వచ్చి ప్రతివారు మట్టి విగ్రహాన్ని పెట్టుకునేలా చేయడమే మా లక్ష్యమని కంటపదంగా వారు తెలిపారు.

## కలువల ప్రాజెక్టు మరమ్మత్తుపై నాయబ్ తహసీల్దార్ కు మెమొరండం అందజేసిన బిజెపి నాయకులు

**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 26 ( తెలంగాణ పత్రిక).**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కల్వల ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం నాయబ్ తహసిల్దార్ కుకి మెమోరండం ఇవ్వడం జరిగింది. నాయబ్ తహసిల్దార్ సానుకూలంగా స్పందించడం జరిగింది. గత నాలుగు,సంవత్సరాల నుంచి గండిపడి నిర్మాణం చేయని పరిస్థితుల్లో గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం పట్టించుకోని ఎడల స్థానిక ఎమ్మెల్యే దానిపైన ఎలాంటి స్పందన లేదని, సొంత మండలం ఆయన గ్రామ పరివాహన ప్రాంత రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టుపై ఎలాంటి చొరవ చూపకపోవడం ఆయనకు మండలం మీద ఉన్న ప్రేమకు నిదర్శనం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్నప్పుడు గండి పడ్డప్పుడు ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్కు ఓట్లు వేయలేదని ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ఆ ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపలేదని, గతం లాగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధోరణితో వ్యవహరిస్తున్నదని, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, రవీందర్, లింగారెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మారుమూల కొమురయ్య,దాట్ల వీరాస్వామి, ఎల్లా గౌడ్ , బొబ్బల శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్, దసారపు రాజు, బాలసానిసంపత్,కొండల్ రెడ్డి, నారాయణదాసు హరీష్, వీరారెడ్డి,వరుకోలు రాజు, బూతు అధ్యక్షులు, అశోక్, సంతోష్, యాదగిరి, వెంకటేశ్వర్లు శ్రీనివాస్ రెడ్డి ఐలయ్య అరవిందు ముడిక కుమార్, తోడేటి శ్రీనివాస్,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## సత్తుపల్లిలో మథర్ థెరిస్సా జయంతి వేడుకలు

సత్తుపల్లి, ఆగష్టు 26 (తెలంగాణ పత్రిక)



మథర్ థెరిస్సా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ ముందు మెయిన్ రోడ్ లో గల మథర్ థెరిస్సా విగ్రహానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఐక్యమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతో మంది అనాధలకు ప్రేమ పంచిన మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆ గొప్ప ప్రేమ మూర్తికి ఘననివాళులు అర్పించటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, ఐ శ్రీను,మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, సత్తుపల్లి మండలం, పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ని సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు

ఆగష్టు 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



ఈరోజు భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు అశోక్ సాదుల ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నాకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రాజేందర్, శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శిలు భిక్షపతి, సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్ బీజేపీ నాయకులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా జన్మదినోత్సవ వేడుక..

తల్లాడ తెలంగాణ పత్రిక ఆగస్ట్ 26



తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా పుట్టినరోజు వేడుక గణంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఓ చిన్న పాపతో కేక్ కట్ చేయించి ఘనంగా వేడుక జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని మదర్ తెరిసా ఎప్పుడు అంటుంటారు మనం అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని అదే ఆ మాతృమూర్తికి జన్మదిన వేడుక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, ట్రెజరర్ అనిమోలుసర్వేశ్వరరావు, మాజీ సెక్రటరీ శీలం వెంకట రెడ్డి, మాజీ ట్రెజరర్ కటికి వెంకటేశ్వరరావు, దేవిశెట్టి వెంకటేశ్వరరావు (వెంకన్న), చిట్టెం నరసింహారావు, కేతేపల్లి భాస్కరరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

## గణపతి మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ఆర్యవైశ్యులు

దేవరుప్పుల, ఆగష్టు 26 (తెలంగాణ పత్రిక):



వినాయక చవితిని పురస్కరించుకుని దేవరుప్పుల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రామ క్లాత్ ఎంపోరియం వద్ద మండల ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇరుకుల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని,అందుకు ఇంటింటా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి యామ సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రాములు, బుక్క శ్రీధర్, శ్రీరంగం సందీప్,మండల పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి

**-ఆరు గ్యారెంటీలు అమలులో అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం.జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 26



అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ రైతుల పట్ల ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత ఆరోపించారు. జిల్లాలో యూరియా కొరత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్ చౌరస్తా వద్ద ధర్నా చేసిన దావ వసంత.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కోతల ప్రభుత్వం తప్ప,చేతల ప్రభుత్వం కాదన్నారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చెయ్యడం విడ్డురంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు తెలుసుకుంటూ పాదయాత్ర చేయ్యాలన్నారు.ఆరు గ్యారంటీ ల ఊసే లేదని,420 హామీలతో తెలంగాణ ప్రజల్ని నిండా ముంచిందన్నారు.పాదయాత్ర లో తులం బంగారం స్కూటీ లు,నిరుద్యోగ భృతి,పెంచిన పెన్షన్ ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు.రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. నువ్వు కొట్టు,నేను ఏడుస్త అన్నట్లుగా కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఉండడం బాధకరం అని అన్నారు.తెలంగాణ మళ్ళీ పునర్వైభవం కావాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఏనాటికైనా తెలంగాణ కు కేసీఆరే శ్రీ రామ రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ,రాయికల్ సారంగాపూర్ మండల,రైతులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ల, మట్వాడ ఆశ్రమ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**-గూడూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని ఊట్ల, మట్వాడ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గూడూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలోని కిచెన్ షెడ్లను, టాయిలెట్స్ ను, తరగతి గదులను, పాఠశాల ల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో స్వయంగా సంభాషించారు. వసతి గృహంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం రుచికరమైన,పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని, భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బందిని తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని, వారికి షెడ్యూల్ ప్రకారం పాటిస్తూ పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను చదువుతున్న విద్యాసంస్థలో విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుల వారికి అభ్యాసాన సామర్థ్యాలను గుర్తించాలన్నారు. టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు. డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పక్కగా సమయపాలన పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహించాలని, తద్వారా ఎలాంటి సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు. వ్యక్తిగత పరి శుభ్రత పై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యతోపాటు క్రీడ అంశాలలో మెలుకువలు నేర్పించాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, అకాడమిక్ ప్రకారం స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకోవాలని గూడూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు సూచించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు -రవీందర్ యాదవ్

**-కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలి..**

**-భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలి..**

**-వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారు..**

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 26,(తెలంగాణ పత్రిక)



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని గణనాథున్ని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు వినాయకుడిని పూజిస్తారని అన్నారు. వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేయకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలతో వేడుకలను నిర్వహించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు..

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

**- జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 26 తెలంగాణ పత్రిక



కొత్తగూడెం : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు,ఆర్అండ్‌బీ,వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలి

**-పట్టణ ప్రజలకు 500 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**-కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**

కోదాడ : ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)



మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎర్నేని నివాసంలో 500 మట్టి వినాయక విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్లాస్ట ఆఫ్ ప్యారిస్ తో రంగురంగుల రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కలుషితమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కావున మట్టి తో తయారు చేసిన విగ్రహాలనే వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ తీపిరిశెట్టి రాజు కాజా గౌడ్, ఒంటి పులి రమా, ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, నెమ్మాది దేవమణి, ప్రకాష్ బాబు, మేకపోతుల సత్యనారాయణ, గంధం పాండు, ఆర్. వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ రమేష్, పారా వెంకటేశ్వరరావు, మల్లు నాగిరెడ్డి, తోకల విజయ, చామర్తి బ్రహ్మం, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జిల్లాలో ప్రతి ఒక్క పంచాయతీ సెక్రటరీ హెడ్ క్వార్టర్లు ఉండాలి

**-గ్రామ కార్యదర్శులు ప్రతిరోజు ఫేషియల్ అటెండెన్స్ చేయాలి.**
**-గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ స్ప్రేకు చర్యలు చేపట్టాం.**
**-డిపిఓ, ఆర్,ఆశలత.**

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 26:

జిల్లాలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ సెక్రెటరీ హెడ్ క్వార్టర్ లో ఉండాలని, అదేవిధంగా ఫేషియల్ అటెండెన్స్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, ఆర్ ,ఆశలత అన్నారు. మంగళవారం ఏనుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మండలంలో జ్వరాలు పరిస్థితి ఏ విధంగా ఉందని పి హెచ్ సి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఆమె



విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో 569 పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి విధులు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా ఫేషియల్ అటెండెన్స్ చేయాలని ఆమె అన్నారు. జిల్లాలో పంచాయతీల వారీగా బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా దగ్గర పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రజలు జ్వరాలు బారిన పడకుండా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జ్వరాలు పరిస్థితిని రికార్డు పరంగా పరిశీలించారు. ఆమె వెంట కల్లూరు డి ఎల్ పి ఓ, జీవీఎస్, నారాయణ. ఏన్కూరు పంచాయతీ కార్యదర్శి, రామ్ కి, బిల్ కలెక్టర్, గాంధీ. తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి గణపతుల తయారీ

**-మట్టి మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం**
**-ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ తోపాటు పీజీ కళాశాలలో ఈరోజు ఈకో క్లబ్ బోటనీ, కెమిస్ట్రీ,డబ్ల్యూఈసి సంయుక్త ఆధ్వర్యంలో , కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన మట్టి గణపతులను విద్యార్థుల చేత తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడంలోనే అసలైన



భక్తి దాగి ఉందని చాటి చెప్పడానికి మట్టి వినాయకుల విగ్రహాలను తయారుచేసి పూజించటం వల్ల పర్యావరణానికి హాని కలగదని తెలిపారు. మట్టి గణపతుల విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రతి పేద కుటుంబ ఆర్థిక స్థితిగతులను మార్చగలిగే శక్తి కేవలం ఒక్క చదువుకి మాత్రమే వుంది








**- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్**

సత్తుపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)

ప్రతి పేద కుటుంబ ఆర్థిక స్థితిగతులను మార్చగలిగే శక్తి కేవలం ఒక్క చదువుకి మాత్రమే వుందని, చదువుని స్థిరాస్తిగా భావించిన ప్రతి ఒక్కరూ కూడా ఉన్నత స్థానాలని అధిరోహిస్తారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ 22 సంవత్సరాలు తలదించుకొని కష్ట పడి బతికితే, తరువాత 70 సంవత్సరాలు తలెత్తుకొని బతుకు వచ్చు అది కేవలం చదువుతో మాత్రమే సాధ్యం అన్నారు. చదువుకి ఉండే విలువ ఈ ప్రపంచంలో దేనికి ఉండదు, మన దగ్గర నుంచి ఎవరైనా దోచుకోలేనిది చదువు మాత్రమే అన్నారు. ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యక్తిగతంగా మేము విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం, వాటిని మీరు సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థానంలో మీరు ఉండాలి అన్నారు. మీ చదువు మీ ఇంటి తో పాటు గ్రామం రాష్ట్రం దేశాన్ని మంచి పేరు తేవడానికి ఉపయోగపడుతుంది, అది చదువుతో కూడిన క్రమశిక్షణ ఉంటే మాత్రమే సాధ్యం. చదువు అంటే మార్కులు మాత్రమే కాదు, చదివిన ప్రతి పాయింట్లో సబ్జెక్ట్ నేర్చుకొని, నేర్చుకున్న సబ్జెక్ట్ ని అమల్లో ఉంచడమే నిజమైన జ్ఞానం అన్నారు. ౦15 సంవత్సరాల తర్వాత ఇదే ప్లేస్ కి మీరందరూ చీఫ్ గెస్ట్ గా రావాలనేది నా కోరిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. మనిషికి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు చెయ్యాలి అనే సంకల్పం మనకుంటే సృష్టి అంతా మనకు సహకరిస్తుంది అన్నారు. మేము ఒక పేద కుటుంబంలో పుట్టి ఈనాడు ఈ స్థాయికి ఎదిగాము అని అంటే అది కేవలం నిబద్ధతతో కూడిన క్రమశిక్షణ పట్టుదల మాత్రమే అన్నారు. మహిళలు ఏమీ చేయలేరు అనే పదాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి డిక్షనరీ లోనే ఆ పదం లేకుండా చేశా అన్నారు. ఒక మహిళ తలుచుకుంటే ఏదైనా చేస్తది అనేది ఈ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నేను నిరూపించా అన్నారు. ఒక మహిళవి నువ్వేం చేస్తావని నన్ను అవమానించి బాధపెట్టిన వారు నేడు నా అపాయింట్మెంట్ కోసం రోజులు తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. ఇలాంటి కసి మీ అందరిలో కూడా రావాలి ఏది రాదు అంటారో అది చేసి చూపెట్టాలి సమాజానికి అప్పుడే మనకు నిజమైన గుర్తింపు ఉంటుంది అన్నారు. నలుగురు ముందు నుంచోని మాట్లాడలేని నేను, పట్టు వదలకుండా నిరంతర కృషితో సాయుధ పోరాటంలో ఈనాడు రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం నాకు వచ్చింది అన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యే ఏం చేస్తదని ఎదిరించిన వాళ్ళు ఈరోజు రాష్ట్రంలోనే మన నియోజకవర్గంలో నేను చేసే అభివృద్ధి చూసి ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునే పరిస్థితిలో ఉన్నారు అన్నారు. ఇదే కదా ఎదుగుదల అంటే ఇలా మీరందరూ ఎదగాలి అన్నారు. విద్యార్థి దశలో మన మీద అనుకుంటే అది తప్పకుండా అవుతాం అన్నారు. ఆ దమ్ము విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉంటుంది అన్నారు. నా పదో తరగతి హిందీలో 56 మార్కులు వచ్చాయి, ఎందుకు నాకు హిందీ రాదు అని పట్టుదలతో ఇంటర్మీడియట్లో సాంస్క్రిట్ కాకుండా హిందీ తీసుకొని మంచి మార్కులు సాధించ అన్నారు. అలాగే మీరందరూ కూడా ఎప్పుడూ ఎక్కడా రాదు అనే భావన పెట్టుకోవద్దు అన్నారు. నేను ఈరోజుకి కూడా చదువుకుంటూనే ఉంటాను, డాక్టర్ అంటేనే నిరంతర విద్యార్థి, 24 గంటలు సర్వీస్ చేసే హాస్పటల్ మాది, మీరు కూడా నిరంతర విద్యార్థులు లాగా ఉండే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలి అన్నారు. మీరు మంచి స్థానంలో ఉంటే మీ తల్లిదండ్రులతో సమానంగా సంతోషించే వ్యక్తులకు మీ గురువులు అన్నారు. అలాంటి గురువులు మిమ్మల్ని ఒక దెబ్బ కొట్టిన తిట్టినా అది మీ మంచి భవిష్యత్తు కోసమే తప్ప మీ మీద కోపంతో కాదని మీరు గ్రహించాలి, అలా గ్రహించిన తల్లిదండ్రులు విద్యార్థులు మంచి స్థానంలో ఉంటారు అన్నారు. వారి పిల్లలతో మాట్లాడుకునే టైం కూడా లేకుండా, మీ భవిష్యత్తు కోసం ఆరాటపడే వాళ్లే గురువులు, అలాంటి గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది, ప్రతి తల్లిదండ్రులు కూడా గురువుల కష్టాన్ని గుర్తించాలి అన్నారు. ఈరోజు మేము చదువుకొని డాక్టర్లు అయ్యి ప్రజలకు సేవ చేసాం కాబట్టే, ఆ సేవను గుర్తించిన మీ తల్లిదండ్రులు అందరు మాకు అవకాశాన్ని ఇచ్చారు, మాకు ఈ అవకాశం చదువు ద్వారానే వచ్చిందని ధైర్యంగా చెప్పగలిగే స్థితి ఈనాడు మాకు ఉంది అన్నారు. చెడు వ్యసనాలకి దూరంగా ఉండండి, మనీషి బతికుండగానే చంపేసేది చెడు వ్యసనాలు, చెడుకి ఎంత దూరంగా ఉంటే మీరు అంత మంచి స్థానంలో ఉంటారు అన్నారు. మనకు ఒక స్థాయి వచ్చేవరకు సెల్ ఫోన్ వాడొద్దు, విద్యార్థి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేది సెల్ఫోనే, మంచికి మాత్రమే వాడాలి దేన్నైనా అన్నారు. ఏదైనా మనమే చేయగలము మనమే చేస్తాము, మనమే చేస్తున్నాము అనేది సమాజంలో నిరూపించాలి అన్నారు. ప్రతి ఒక్కరు కూడా వరల్డ్ ఫేమస్ అని భావించి ఆ విధంగానే మన ప్రవర్తన కానీ ప్రణాళిక గాని ఉండాలి అన్నారు. మీరందరూ మంచి స్థానంలో ఉండాలని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకి మాకు ఈ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో మీ అందరి సేవలు ఈ ఈ దేశానికే ఉపయోగపడాలని, మీకు ఏ అవసరం వచ్చినా మీ తల్లిదండ్రులు లాగా మేము ఎప్పుడూ వెన్న అంటూ ఉంటామని మీకు మాటిస్తూ మీ అందరికీ ఆల్ ది బెస్ట్ .. అంటూ ముగించారు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీరు చేసే ప్రతి పనిలోనూ విఘ్నేశ్వరుని అనుగ్రహం ఉండాలి

**-తెలుగు రాష్ట్రాల ప్రజలకు- వినాయక చవితి శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే దంపతులు**

సత్తుపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)



తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితి మీ జీవితంలో ఆనందాన్ని, విజయాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "ఓం వక్రతుండ మహాకాయ.. ప్రతి పనిలోనూ మీకు విజయం చేకూరాలని గణేశుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. "మీరు చేసే ప్రతి పనిలోనూ విఘ్నేశ్వరుని అనుగ్రహం ఉండాలని, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. "గణపతి బప్పా మోరియా! మీకు సుఖ సంతోషాలు, సంపదలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలుపుతూ మట్టి గణపతులను వాడుదాం. పర్యావరణాన్ని కాపాడుదాం. అంటూ ప్రజలను మట్టి గణపతులను పూజించాలని కోరిన ఎమ్మెల్యే మట్టా దంపతులు,

## విద్యార్థులందరికీ సకాలంలో సర్టిఫికెట్స్ ఇవ్వాలి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 26:



విద్యార్థులకు అడ్మిషన్స్ సీజన్ నడుస్తున్న సందర్భంగా సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ సకాలంలో సర్టిఫికెట్లు అందజేయాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఏన్కూర్ తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తహాశీల్దార్ శేషగిరి రావుతో మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులు త్వరగా పూర్తిచేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేసి కార్యాలయానికి వచ్చే వారికి సేవలందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో జీవీఎస్, నారాయణ. డిప్యూటీ తహాశీల్దార్ కిరణ్ కుమార్. రెవెన్యూ ఇన్స్పెక్టర్, శ్రీనివాసరావు. రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం...

కల్లూరు, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)



మట్టి గణపతులను వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం... అంటూ తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శన చేశారు. మంగళవారం కల్లూరు పట్టణ సెంటర్లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో మట్టి గణపతులను వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ తలపెట్టిన ర్యాలీని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై అవగాహన

గుండాల, తెలంగాణ పత్రిక:



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్ఐ తేజం రెడ్డి విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సామాజిక మాధ్యమాలు, ఇతర చెడు వ్యసనాలకు యువత బానిస అయ్యి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుంట రమేష్, కంబాలపల్లి రమేష్, పృథ్వి, దశరథ, సోమన్న, సురేష్, బీబీజాన్, హేమలత, మహేష్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

# బిజెపి జిల్లా కార్యదర్శిగా లింగంపల్లి

మంగపేట, ఆగస్టు 26(విశాల తెలంగాణ ):



ములుగు జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి గా లింగంపల్లి శ్రీనివాసరావు నియామకం అయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వుల్ని ఆయన మంగళవారం జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం చేతులమీదుగా అందుకొన్నాడు. లింగంపల్లి శ్రీనివాసరావు చిన్నప్పటి నుండి ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగి చిన్న వయసులో నే ఎన్నో కార్యక్రమాలు చేసాడు. తరువాత బిజెపి లో కొన్ని సంవత్సరాల నుండి పార్టీకి ఆయన చేసిన సేవా ప్రతిఒక్కరికి స్ఫూర్తి దాయకం. సమాజసేవా కార్యక్రమంలో ముందుంటు అనేక సేవా కార్యక్రమాలు చేసాడు. రామునికి హనుమంతుని భక్తునిగా హనుమాన్ గురుస్వామి గా మండలంలో మంచి గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనకి అప్పజెప్పిన పార్టీ బాధ్యతలు క్రమశిక్షణ తో నిర్వహిస్తాను అని, ములుగు జిల్లాలోని ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రైతులకు పంట నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి



మామడ మండల్ రిపోర్టర్ ఆగస్ట్ 26( తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా మామడ మండల్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం తాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయాలని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంజిత్ కుమార్ బత్తుల అడ్వకేట్ సీనియర్ నాయకులు కొంద్రా రాజారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఏలేటి చిన్నారెడ్డి,శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులుLV రమణ రవి కోశాధికారి పందిరి సురేందర్ నాయకులు మార నర్సారెడ్డి నరేందర్ రెడ్డి రాజు గోవర్ధన్ రెడ్డి అశ్విన్ రెడ్డి భీమ్ రెడ్డి సురేష్, గోవర్ధన్,రాజు, ఆశన్న, పవన్, నరేందర్ రెడ్డి పోతరాజు శ్రీనివాస్ సత్యపాల్ గోవర్ధన్ రాజు సురేష్ మల్లేష్ భాస్కర్ అశ్విన్రెడ్డి రాజేశ్వర్ సచిన్అన్ని గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో ఏడూళ్ళ బయ్యారంలోనే మూడు కుక్క కాటు కేసులు



పినపాక,, ఆగష్టు 26 (తెలంగాణ పత్రిక)

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో రోజురోజుకు కుక్కకాటు కేసులు ఎక్కువవుతున్నాయని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. మంగళవారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ మండల పరిధిలోని ఈ బయ్యారం గ్రామం నుండే ఆదివారం ఒక కుక్క కాటు కేసు, సోమవారం ఇరువురి పైన కుక్కలు దాడి చేశాయని తెలియజేశారు. ఈ ముగ్గురిపై కుక్కలు విపరీతంగా దాడి చేసి చాలా తీవ్రంగా గాయపరిచాయన్నారు. వీధి కుక్కల దాడిలో అనేకమంది గాయపడుతున్నారని , వారికి రాబిస్ ఇంజక్షన్ అందిస్తున్నామని, అత్యవసరమైతే మణుగూరు ఏరియా హాస్పిటల్ కు పంపిస్తున్నామని తెలియజేశారు

# శాంతియుతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ శంషాద్దీన్

తెలంగాణ పత్రిక




నాగర్ కర్నూల్ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఎస్సై శంషాద్దీన్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతి, సామరస్యంతో జరగాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఉత్సవ కమిటీలతో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టించాలని, డీజేలు, బాణాసంచా వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదని నింబంధనకు విరుదంగా శబ్దం చేస్తున్నట్లు అనిపిస్తే అట్టి వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వినాయక కమిటీ వారు దగ్గర ఉండి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎటువంటి రాజకీయ పార్టీ గొడవలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులందరిది, అత్యవసర పరిస్థితిలో డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే ప్రజలు మండపాలలో తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తలు:పరిమిషన్ ఆన్లైన్లో తీసుకోవలెను.ప్రతి ఒక విగ్రహంకీ ఒక హెచ్ ఆర్గనైజర్ 24/7 ప్రత్యేకంగా ఉండవలెను.ఎలెక్ట్రిక్ కనెక్షన్ సంబంధించిన డిపార్ట్ మెంట్ తోనే తీసుకోవలెను. డీజే లు ఉపయోగించ కూడదు.నార్మల్ ప్రదేశంలో 55 డెసిమల్ స్కూల్ హాస్పిటల్ ప్రదేశంలో 50 డెసిమల్ సౌండ్ మాత్రమే ఉపయోగించవలెను.ఎలాంటి కమ్యూనిటీ,పార్టీలకు విరుద్ధంగా పాటలు పెట్టకూడదు. విగ్రహ ప్రదేశాలలో మద్యం సేవించి కాని అసాంఘిక కార్యక్రమాలు చేపట్టకూడదు. ఫైర్ ఎక్సటింగీషర్ :-ఫస్ట్ ఎయిడ్ సాండ్ వాటర్ ఫామ్ లాంటివి ఏర్పాట్లు చేసుకోవాలి. మా పోలీసు వారికి సహకరించి ఎలాంటి లా అండ్ ఆర్డర్ కి ఇబ్బంది కలిగించ కుండ వినాయక చవితిని జరుపుకోవాలని ఎస్సై శంషాద్దీన్ ఉన్నారు.చారకొండ మండల ప్రజలు అందరు కలసికట్టుగా ఆనందాలతో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని తెలిపారు.

# మట్టి గణపతే మహా గణపతి

- వినాయకచవితికి మట్టిగణపతులనే పూజించండి.
- విఘ్నేశ్వరుని దయతో అన్ని విఘ్నాలు తొలగాలి
- వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి
- వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు...
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక):

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని చెప్పారు. విఘ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు.



విఘ్నేశ్వరుని దయతో ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్ధించారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమ ను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్టమని " మట్టి గణపతే మహా గణపతి " అని చెప్పారు. వినాయకచవితికి మట్టిగణపతులనే పూజించండి. మనం ప్రకృతిని పేమిస్తే, గణపతి మనల్ని ప్రేమిస్తాడు. మనం ప్రకృతిని రక్షిస్తే, గణపతి మనల్ని రక్షిస్తాడు. పర్యావరణాన్ని పరిరక్షణతో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద యువత, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ లైన్ ల విషయం లో, చెరువుల్లో నిమర్జనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గాంధీ చౌరస్తాలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం

-బండి సంజయ్ పై చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలి.

-జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు.

హుజురాబాద్ ఆగస్టు 26 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం చేసి, నిరసన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్లో జనహిత పాదయాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని అనడం తన అవివేకానికి నిదర్శనం అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కూడా దొంగ ఓట్ల ద్వారానే వచ్చిందో మహేష్ కుమార్ గౌడ్



సమాధానం చెప్పాలని, కరీంనగర్ ప్రజలకు అలాగే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో కైలాసకొటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, గట్టు రాకేశ్, ఆకుల పోచయ్య,



శంకర్, సిరియాల విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 26,(తెలంగాణ పత్రిక)

మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి (స్టార్మ్ వాటర్ డ్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఈ సందర్బంగా పీఏసీ చైర్మన్ గాంధీ, మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని , వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు



అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ, తెలియచేసారు. త్వరలో నే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పీఏసీ చైర్మన్ గాంధీ, అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , చుట్టుపక్కల కాలనీ వాసులకు



ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని పీఏసీ చైర్మన్ గాంధీ, తెలియచేశారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని పీఏసీ చైర్మన్ గాంధీ, తెలియచేసారు, ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శరత్ రెడ్డి, మేనేజర్ సునీత ,ఇంజనీరింగ్ విభాగము అధికారులు ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ , ఎలక్ట్రికల్ %రాజు% రవిచంద్ర మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్

-టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి

-విదేశీ ఉపాధి అవకాశాల పట్ల ఆసక్తి గల వారికి అయ్యే ఖర్చులో 20% జిల్లా నుంచి సబ్సిడీ

-టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 26 ( తెలంగాణ పత్రిక)

విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు



కల్పిస్తుందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( 32.76-34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ - ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ - హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ శ్రీమతి ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com